VISALAANDHRA Phone No 7530 ఉదయం *** Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 222 | విజయవాడ 20—11—74 బుధవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

భారత, సోవియట్ శాస్త్ర సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 19

భారత-సోవియట్‌లమధ్య నవ్వేనెల జరిగే ఒప్పందంవల్ల శాస్త్ర రంగంలో రెండుదేశాల సహకారం విస్తరింపబడుతున్నదని శాస్త్ర సాంకేతికశాఖ మంత్రిత్వశాఖ నేడిక్కడ చెప్పారు. కొత్త, మౌలికశక్తి సమీకరణ, అణు వనరుల శాంతిగా వినియోగం, వైద్యం, ప్రకారోగ్యాలలో పరిశోధన, జాగ్రత్తనుండి రసాయన ఉత్పత్తులు, ప్రజాపూపంలో ఇందనంతీసే పద్ధతి అను భారతీయులు నేర్చుకుంటారు

ఇదీలోకం

ఆయన సంపూర్ణ విధ్వంసం పార్టీ తటాలు, పర్ర భక్షితం, వ్యూహ తటాలు, పారిశ్రామికోత్పత్తులో

పీకింగ్ రేడియో ఉప తీర్మానాలు

న్యూఢిల్లీ, నవంబరు 19

పీకింగ్‌రేడియోకమ్యూనిస్టు పరిస్థితి ఏర్పడిన అనంతరం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను అనుసరించి నిర్వహించాలని నేడు తీర్మానంలో తెలియచేయబడింది.

భారత, పాక్ తీర్మానాలు రెండుకీ శ్రీలంక ఓటు

జకార్తా, నవంబర్ 19

దక్షిణాసియాలో అణ్వాయుధ రహిత మండలం ఏర్పడుతున్న ఐరాస రాజకీయ కమిటీలో ఓటింగ్ జరగనున్నదనగా భారత, పాక్ తీర్మానాలు రెండింటికీ ఓట్ చేస్తామని శ్రీలంక ప్రకటించింది.

రెండు వేపుల పట్ల సమాన వైఖరి ప్రదర్శించేందుకు శ్రీలంక ఈ తీర్మానం కుంటున్నట్లు కనిపిస్తోంది అయితే అణ్వాయుధ రహిత మండలాలపై ముందుగా సంప్రదింపులు జరుగాలన్న భారత్ వాదనతో కాము ఫ్రూర్గా ఏకీభవించడంలేదని శ్రీ లంకదాఖలుపరచిన విజ్ఞప్తిలో పేర్కొన్నది.

హత్యాకాండపై ఆపాలని అరాఫత్

అల్జీర్స్, నవంబరు 19

పాలస్తీనా రాజ్యంకోసం శాంతియుతంగా ప్రదర్శనలు జరుగుతున్న స్త్రీలు, పిల్లలపై ఇజ్రాయిల్ హత్యాకాండను వి ల పాలస్తీనా విముక్తికొరకు అధ్యక్షుడు యాసర్ అరాఫత్ నిన్న జరాపకు సందేశం పంపారు.

కమ్యూనికి కాలదుపుతున్న ఇజ్రాయిల్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేస్తున్నారు. పాలస్తీనా విముక్తి సంస్థ పట్ల అమెరికా విధానాలలో మార్పేమీ లేదన్నారు

కువైట్ పర్యటన అనంతరం ఆయన నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు గత రాత్రి విమానంలో అల్జీర్స్‌నుండి అయిదు గేరాడు.

జెరూసలెంలో పాలస్తీనా ప్రజల నిరసన ప్రదర్శనలు

జెరూసలెం, నవంబర్ 19

చారిత్రాత్మకమైన జెరూసలెం నగరంలో వాలుగేళ్ళ తర్వాత ప్రప్రథమంగా పాలస్తీనా యువకులు నిన్న నిరసన ప్రదర్శన జరిపారు.

ఇజ్రాయిల్ సాయుధ పోలీసు దళాలను భారీయ చేయక పాలస్తీనామాదీ అంటూ నిర్భీతిగా వందలాది మంది నినాదాలిచ్చారు

నగర ప్రాకారాల లోపలా వెలువలా నిరసన పెల్లుపలు పెల్లుబికాయని ఏ. పి. వార్తాసంస్థ కథనాన్నిబట్టి తెలుస్తోంది.

నగరం ఉత్తర శివార్లలో జరాన నిర్మించిన పాతకాలపు ప్రదర్శకులు పాలస్తీనా విముక్తి పతాకను ఎగరవేశారు.

దొంగతనంగా విద్యుత్ వినియోగం

హైదరాబాద్, నవంబరు 19

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా కొంకుదురు, పోలమరు గ్రామాలలో రైతులు విద్యుత్‌ను దొంగతనంగా వినియోగిస్తుండగా రాష్ట్ర విద్యుత్ బోర్డు విభాగాలకు చెందిన ఇంజనీర్లు పట్టేశారు

ఈ మిల్లులకు వరుసగా రు 16½ వేలు రు. 1½ వేలు జరిమానా విధించి, విద్యుత్ కనెక్షన్లను తీసివేశారు.

పార్లమెంటు ముందు ఎఐటియుసి ధర్నా నేడే

వేతన స్తంభనకు నిరసనగా దాంగే వాయకత్వాన

న్యూఢిల్లీ, నవంబర్ 19

వేతన స్తంభనకూ, నగ సాంపులకు గురైన రైల్వే కార్మికులను వసుల్లో చేర్చుకోవడంలో జాప్యానికి నిరసనగా రేపుపార్లమెంటు ముందు శ్రీ ఎస్. ఎ. డాంగే నాయకత్వాన ఎ ఐ టి యు సి రోజంతా ధర్నా జరపనుంది.

31 మంది పార్లమెంటు సభ్యులు, భారత రైల్వే కార్మిక సమాఖ్య అధ్యక్షులు పేరర్లు, ఎ. ఐ. టి. యు. సి కార్యదర్శులు, సభ్యులు ధర్నాలో పాల్గొంటారు. ప్రభుత్వం ఎత్తిన పోయిందిన్నప్పటికీ రైల్వే సమ్మె తర్వాత పరిస్థితిలో ఎలాంటి మార్పూ లేదని ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగేనేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

రైల్వేలలోకార్మికులు సభ్యత్వంను కాపాడ్డంగా ఎంచి మరీ పగసాధింపులకు పాల్పడుతున్నారు. తిరిగి పనుల్లో చేర్చుకున్న ఉద్యోగులను కూడా వరిగబ్బుపరచి అవిధేయత చేయడం, తక్కువ గ్రేడులకు రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతోంది ఇంక్రిమెంట్లు ఆపేసి, వైద్యకారణంలేదని, విశ్రమించే క్వార్టర్లనుండి ఖాళీచేయాలని నోటీసులు పంపిన సంఘటనలు కూడా ఉన్నాయని శ్రీడాంగే అన్నారు.

2,96,000 మందికి సర్వీసు బ్రేక్

ఇంకా 2 లక్షల 95 వేల మంది కార్మికులను సర్వీసు బ్రేక్ శేషుల నుండి తప్పించలేదు. ఇంకా 5,887 మంది పర్మనెంట్ ఉద్యోగులను తిరిగి పనుల్లో పెట్టకోలేదు

ఎడుగురు రైల్వే కార్మికులుకాక కటకటాల వెనకనే ఉన్నారు. 7018 శేషులు కోర్టులో ఇప్పటికీ అపరిష్కృతంగా పడి ఉన్నాయి. దానివల్ల ఆ కార్మికుల విజయపైన అర్థపుకు, చెప్పరాని బాధలకూ గురి అవుతున్నారని శ్రీ డాంగే అన్నారు.

వేతన స్తంభనవల్ల ఆర్థిక పరిస్థితి అణాపంగైన మెడగునపడ బోదన్నారు ప్రభుత్వం తన ఆర్థిక విధానాలను మార్చుకుని కొత్త ఒప్పందం పెట్టాలి. గుత్త పెట్టుబడిదార్లు, డాంగరీల్ దాస్లు బ్లాక్ మార్కెటర్లు లాంటి పెద్ద చేపల్ని పట్టుకోవాలన్నారు.

ఇతర ట్రేడ్ యూనియన్లను తన దర్నాకు ఆహ్వానించకపోవడం ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రైల్వే కార్మికులపై పగసాధింపును అంతం చేయాలని ప్రసంద ట్రేడ్ యూనియన్ సమాఖ్య, రకరకాల కార్మికుల అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ (ప్రాగ్) భారత ప్రభుత్వానికి గట్టిగా చెప్పాయన్నారు

చరిత్రకాదు - చెత్త

మద్రాసు, నవంబరు 19

"భారత కళాశాలల్లో చెప్పే తరిత్ర, తరిత్ర కాదు అది అర్థంలేని పట్టి చెత్త పృతప్రాయమైంది దానికి కదలించే శక్తి లేదు" అని తమిళనాడు మంత్రివర్గం, తరిత్ర పరిశోధక శాఖ కమిషనర్ శ్రీ తమ్మేవేది బదరీనాథ్ అన్నారు

మద్రాసు కళాశాల విద్యార్థుల సభలో ఆయన ప్రసంగించారు. "భారతీయ తత్వశాస్త్రం, పాలకుల శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, వివరికి పైన్నుపేరిట కూడా వారు యేమకరంపై గుప్పించే వాటికి అర్థం లేనేలేదు ఎందుకంటే అవి ఏ కాలంలో ఎలా వుంటాయన్న సందర్భ శుద్ధి లేకుండా చెప్తారు. వాటి అర్థరాహిత్యం ప్రమాదకరం ఎందుకంటే చారిత్రకంగా అర్థం చేసుకొనని సిద్ధాంతం కంటే ప్రమాదకరమైందేదీ లేదు" అన్నారు

పెట్టుబడుల కర్షమైన జాబితాలో కేరళ పీచు పరిశ్రమ

న్యూఢిల్లీ, నవంబరు 19

కేరళ పీచు పరిశ్రమను పెట్టుబడుల మంజూరికి అర్హమైన పరిశ్రమల జాబితాలో రిజర్వు బ్యాంకు చేర్చిందని నేడు లోక్‌సభలో ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి సుశీలా రోహతగి తెలియచేశారు

రిజర్వు బ్యాంకు సవరణ బిల్లుపై తర్కు సందర్భంగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. శ్రీ తంద్రప్పన్, శ్రీ మూడుల్ హజా (మా) పై దిమాండు చేశారు.

పీచుపరిశ్రమను పునర్ వ్యవస్థీకరించే పథకాన్ని ప్రస్తుతం ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నదని ఆమె చెప్పారు.

రాష్ట్రపతి హైద్రాబాద్‌రాక

హైద్రాబాద్, నవంబరు 19

రాష్ట్రపతి వఫ్రుద్దీన్ అలీఅహ్మద్ తన శ్రీమతితోసహా నేటి మధ్యాహ్నం ఇక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు

రాష్ట్రంలో ఆయన మూడురోజులపాటు పర్యటిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి వర్గ సహచరులు, శాసనసభ్యులు అధ్యక్షులు శ్రీ వెంకట సుబ్బయ్య డిప్యూటీ స్పీకర్ శ్రీ సయ్యద్ రహ్మత్‌అలీ, ఏ. ఏ. సి అధ్యక్షులు శ్రీ వెంకటనారాయణ, తదితర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు

పై విమాన గౌరవ వందనం స్వీకరించిన తర్వాత రాష్ట్రపతి రాజ్‌భవన్‌కు వెళ్ళారు

విమానాశ్రయంలో మంత్రివర్గ సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రాష్ట్రపతికి పరిచయం చేశారు.

రేపు ఉదయం రాజమండ్రికి హెలికాప్టర్ లో బయలుదేరి రైలు మార్గం రోడ్డుమీదికి ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం స్థానిక స్టేడియంలో జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు

21 వ తేదీ సాయంత్రం హైద్రాబాద్‌లో రవీంద్ర భారతిలో జరిగే సాంస్కృతిక ప్రదర్శన తిలకిస్తారు

22 ఉదయం ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెడతారు.

ప్రధానిచిత్రపటం ఆవిష్కరణ

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేటి సాయంత్రం జూబిలీ హాలులో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీమతి గాంధి 57 వ జన్మదినోత్సవం సందర్భంగా యీ చిత్రపటాన్ని ఆవిష్కరించడం జరిగింది.

నూనెరంగుల యీచిత్రపటాన్ని శ్రీ చేమకూరి నర్సయ్యనారాయణ వేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగించారు.

పశ్చిమాసియాలో తీవ్రం కానున్న పరిస్థితి

—ఫోర్డ్

వాషింగ్టన్, నవంబరు 19

పశ్చిమాసియాలో పరిస్థితి తీవ్రతరమయ్యే ప్రమాదమున్నదని అమెరికా అధ్యక్షులు ఫోర్డ్ అన్నారు

అమెరికా న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు అనే పత్రిక ఇంటర్వ్యూలో ఆయన పై విషయం తెలిపారు.

ఇజ్రాయిల్, అరబ్ దేశాలమధ్య మరో పోరు పర్యవసించే ప్రమాదం వున్నదని పరిశీలకులు నూనె సరఫరాపై అరబ్ దేశాలు సమ్మె విధించడం ప్రకటించవచ్చునని, తూర్పు హార్బర్లలో అమెరికా, సోవియట్ యూనియన్‌ల ఏర్పాటుకంగా ఇరుక్కోవచ్చునని ఫోర్డ్ అన్నారు.

పశ్చిమాసియాలో 'అగ్గిరాజ్యాల వెఱ్ఱి' సైనా అరోపణ

జకార్త, నవంబరు 19

ఆక్రమిత అరబ్ ప్రాంతాలన్నిటినుండి ఇజ్రాయిల్ ఉపసంహరించుకోవాలనీ, పాలస్తీనా ప్రజల జాతీయ హక్కులను పునరుద్ధరించవలసిందే జరాన జనరల్ జనెంట్లో చైనా తెలిపింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం అగ్గిరాజ్యాల రెండూ పోటీపడి పశ్చిమాసియాలో తమ ప్రభావిత మండలాలను విస్తరించ జూశాయని చైనా ప్రతినిధి హువాంగ్‌హువా అన్నారు

అస్పత్రి బావిలోపడి నిరుపేద ఆత్మహత్య

ఖమ్మం, నవంబరు 19

ఖమ్మం ప్రభుత్వ అస్పత్రిలో వైద్య పరుపాయం నిరాకరించబడిన ఒక నిరుపేద పట్టణగల అస్పత్రి బావిలోపే పడి తనువు చాలించాడు.

ఖమ్మం పట్టణంలో ఇరవాసపురం వాడకుచెందిన లింగం సైదులు అనేకతనిది పేద ఉప్పరి వ్యాధితో బాధపడుతున్నాడు. అతన్ని అస్పత్రిలో చేర్చుకొనుటకు డాక్టర్లు అంగీకరించనందున జ్వాధి ముదిరి తిండి కూడా సరిగాలేక అస్పత్రిఆవరణలోపే పడి వుంటూ వచ్చాడు.

ఇతని దీనావస్థను చూచి జూనెల 18 వ తేదీనాటి పట్టణ అస్పత్రి ఆవరణలోనున్న బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి 6 గురు పిల్లలు, భార్య వున్నారు.

ఈ ఘటనపైన విచారణ జరపాలని అధికారులను కోరుతూ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం వంగయ్య ఒక ప్రకటన చేశారు. (వి.వి.)

రాష్ట్ర మహాసభ ప్రతినిధులకు సూచనలు

విశాఖపట్నం, నవంబరు 19

విశాఖపట్నంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 13 వ మహాసభకు వచ్చే ప్రతినిధులు ఈ క్రింది సూచనలు గమనించాలని కోరుతున్నాం.

మహాసభకు వచ్చే ప్రతినిధులందరూ పట్టణంలోగల వివిధ ప్రాంతాలలో వసతులు ఏర్పాటు చేయబడినాయి

26 వ తేదీ సాయంత్రం గం. 4.30 నిలకు వచ్చే హైద్రాబాదు - పోరా ఎక్స్‌ప్రెస్‌కు, అదే రాత్రి గం. 10.00 లకు వచ్చే సికింద్రాబాద్ - పూరీప్యాసింజరుకు, 27వ తేదీ ఉదయం గం. 5.00 లకు వచ్చే మద్రాసు-పోరా జనతా ఎక్స్‌ప్రెస్‌కు వచ్చే జారిని బా లైటు స్టేషన్‌లో కలిసికొని విశిష్ట వసతుల వలంటీర్ ఏర్పాట్లు చేయబడినవి.

26 వ తేదీ సాయంత్రం నుండి 27 వ తేదీ ఉదయం వరకు ఇన్నిలలో వచ్చే ప్రతినిధులను వసతికి చేర్చడానికి, బస్ స్టాండులో ఏర్పాట్లు చేయబడినవి.

26 వ తేదీ సాయంత్రం నుండి 27 వ తేదీ ఉదయం వరకు బస్టాండులోను, రైల్వే స్టేషన్‌లోను వాలంటీర్లు ఉంటారు.

26 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపుగా విశాఖపట్నం చేరుకొనే ప్రతినిధులకు మాత్రమే ఆ రాత్రి భోజనము ఏర్పాటు చేయబడును. ఆ తరువాత వచ్చేవారు ఆ రాత్రికి భోజనము విషయంలో స్వంత ఏర్పాటు చేసుకొనవలసియుంటుంది.

1974 నవంబరు 27 ఉదయం నుండి డిశంబరు 1 వ తేదీ రాత్రి వరకు రెండు పూటలా భోజనము, ఉదయం అల్పాహారము కాఫీ, సాయంత్రం టీ, ఏర్పాట్లు చేయబడ్డాయి.

ప్రతినిధులందరూ డిశంబరు 2 వ తేదీ ఉదయానికి ముందుగా తమ తమ బసలను ఖాళీచేయవలసి ఉంటుంది. ఎవరైనా 2 వ తేదీని కూడా ఉండదలచుకొన్నవారు, ఆహ్వానసంఘానికి ముందుగా తెలియజేస్తే వసతిమాత్రము ఏర్పాటు చేయుటకు ప్రయత్నింపబడును

కొద్దిగా తలిప్రారంభపనులనదికాబట్టి వచ్చేప్రతినిధులందరూ పెట్టింగులు, దుప్పట్లు తెచ్చుకోవలెను.

తమ స్వంతఖర్చులతో వచ్చేవారు, పోర్టుకు దగ్గిరగా ఉన్న హార్బర్ టి పోర్టు వర్కర్స్ యూనియన్ ఆఫీసువద్దకు రాబోవు బస్సులో హాజరయ్యే ప్రతినిధివర్గాలు వెంటనే "ఆహ్వానసంఘం కార్యాలయం, అల్లిపురం, విశాఖపట్నం-4" కు టెలిగ్రాంద్వారా తెలియజేయాలి

ప్రతినిధులు ఎవరైనా అవసరమున్నట్లయితే అల్లిపురంలో ఉన్న ఆహ్వానసంఘం ఆఫీసు (టెలిఫోన్ నెం 5138)ను గాని, హార్బర్ టి పోర్టు వర్కర్స్ యూనియన్ ఆఫీసు (ఫోన్ నెం. 2335)ను గాని కాంటాక్టు చేయవచ్చును.

ఇట్లు,

ఆహ్వానసంఘం.

రైల్వే కార్మికులపై కేసులు: ఇంద్రజిత్ గుప్తా తీవ్రనిరసన

వివరాలివ్వనందుకు

న్యూఢిల్లీ, నవంబరు 19

అనేక ఆరోపణలతో ఇంకా కోర్టుల్లో విచారింపబడుతున్న రైల్వేకార్మికులసంఖ్య తెలిపేందుకు నిరాకరిస్తున్న రైల్వేమంత్రి సైఫుద్దీన్ కిచ్లూ పై సభ్యులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా నేడు లోక్‌సభలో తీవ్ర నిరసన తెలిపారు

సభ అంటే మంత్రి మిశ్రాకు ఏమాత్రం గౌరవంలేదనీ, పైగా సభ్యులు నిరసనలు తెలుపుతూంటే దూసి నవ్వుతున్నాడనీ అన్నారు "ఇదేమన్నా జోకా! ఆయన పిగ్గు పడాలి మంత్రి తన ప్రవర్తనను ఇంకా అలాగే కొనసాగిస్తే ఆ మొహంమీంది దిబుసవ్వు తుడిచేస్తాం"అని ఆయనే ఆగ్రహంతో అన్నారు

శేషులను ఉపసంహరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉండగా రైల్వే అధికారులే అర్థ కుంటున్నారన్నది అసలు సమస్య. తాపీపనిలోనో శేంద్ర అధికారులకు పంపిన అదేగాలేమిటి? అని అడిగారు హింసాకాండ, విధ్వంసం శేషులను రైల్వేలు ఉపసంహరించ లేదనీ, తప్పుడు తన మూలాన శాసు ప్రభుత్వాలు సంప్రదించుకోవాలి అరాన జనరల్ జనెంట్లో చైనా తెలిపింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం అగ్గిరాజ్యాల రెండూ పోటీపడి పశ్చిమాసియాలో తమ ప్రభావిత మండలాలను విస్తరించ జూశాయని చైనా ప్రతినిధి హువాంగ్‌హువా అన్నారు

ప్రధానమంత్రి జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 19

ప్రధాని శ్రీమతి గాంధి విరామంలేకుండా నేడు తన 57 వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు

నేడుదయం వ్యక్తిగతంగా పర్వి అభినందనలు తెలిపేందుకు ప్రధాని ఎవరినీ అనుమతించలేదు

రాష్ట్రపతి శ్రీ వఫ్రుద్దీన్ అలీఅహ్మద్ నిన్న ప్రధాన మంత్రిని ఆమె నివాస గృహంలో కలుసుకొని జన్మదినోత్సవ అభినందనలు తెలిపారు గులాబి పుష్పమాలను రాష్ట్రపతి ప్రధానమంత్రికి బహూకరించారు

విద్యార్థుల దినంగా ప్రధాని జన్మదినోత్సవం

హైదరాబాద్, నవంబరు 19

ప్రతి సంవత్సరం ప్రధాన మంత్రి ఇందిరాగాంధి పుట్టిన రోజును (నవంబరు 19) 'విద్యార్థుల దినంగా' ఇక ముందు ప్రభుత్వం పాటిస్తుందని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడిక్కడ తెలియ చేశారు.

శ్రీమతి గాంధి జన్మదినోత్సవాన్ని జరపబూనికై ఏర్పరచిన విద్యార్థుల కమిటి సమావేశంలో శ్రీ కృష్ణారావు ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రవర్తించాలని కోరారు.

ప్రకాశంహాలులో జరిగిన ఈ జన్మదినోత్సవ వేడుకలు అధికసంఖ్యలో విద్యార్థుల హాజరయ్యారు మాజీమంత్రి శ్రీ ప్రభాకర రెడ్డి అధ్యక్షత వహించారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యార్థుల సంక్షేమబోర్డును ఏర్పరచనున్నట్లు మంత్రి వెల్లడించారు

అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, సమాజంలో విద్యార్థులకు నాటికి, నేటికి ప్రత్యేక స్థానం వుందన్నారు విద్యార్థుల కనేక సమస్యలున్నవని,వాటి పరిష్కారానికి ప్రత్యేకమైనశ్రద్ధ తీసుకోవాల్సివుందన్నారు

ప్రస్తుత విద్యాశాఖ అత్యధిక సంఖ్యలో గల విద్యార్థులకొరకు నియమింపబడింది కాని ఈ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే అంకితమైనట్లు కనపడుతున్నదని ఆయన విమర్శించారు.

భారత - పాక్ ప్రతినిధుల మూడవదఫా చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 19

విమానయానాల, వలసదారుల పునరుద్ధరణ సమస్యపై నేడు రావల్పిండిలో భారత పాక్ ప్రతినిధులమధ్య మూడవదఫా చర్చలు జరిగాయని పాక్ రేడియో వెల్లడించింది

ఈ చర్చలు ఉదయం 90 నిముషాలు వేపు జరిగాయి.

మొదటి దఫా చర్చలు నిన్న జరిగాయి

టెలెక్స్ సర్వీసు ప్రారంభం

భారత్-పాక్‌ల మధ్య

న్యూఢిల్లీ, నవంబరు 19

భారత్ - పాక్‌ల మధ్య నిన్నటినుంచి టెలెక్స్ సర్వీసు ప్రారంభమైందని నేడిక్కడ అధికార ప్రకటనలో వెల్లడించారు

భారత్‌లోని టెలెక్స్ వినిమయదారుడు ఏరోజైనా ఏ సమయంలో అయినా పాక్‌లోని ఏటెలెక్స్ వినిమయదారునితో అయినా సంభాషించవచ్చు

అతింటింగ్ సౌలభ్యంకోసం టెలెక్స్ సర్వీసులకు సంబంధించి భారత దేశాన్ని మూడు మండలాలుగా విభజించారు

యు పి హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, ఢిల్లీలను మొదటి మండలంగా, బొంబాయి తప్ప మిగతా మొత్తం దేశాన్ని రెండవ మండలంగా, బొంబాయి నగరాన్ని మూడవ మండలంగా విభజించారు.

మొదటి మండలానికి చెందినవారు టెలెక్స్ ఫీజు మొదటి మూడు నిముషాలకు లేక అందులో తక్కువ కాలానికి రు. 24 ప్రతి అదనపు నిముషానికి లేక నిముషంలో ఎన్నవ వంతైనా సరే అదనంగా రు 8 లు చెల్లించాల్సి వుంటుంది

రెండవ మండలంలో టెలెక్స్ రేటు రు 33 లుగా, మూడవ మండలంలో రు. 12 గా నిర్ణయించారు.

వరంగల్ వద్ద పోలీస్ క్వార్టర్స్

వరంగల్, నవంబరు 19

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడికి దగ్గరగా ఉన్నపమ్మూరులో పోలీస్ క్వార్టర్స్‌కు ప్రారంభోత్సవం చేశారు

పోలీస్ శాఖవారు కార్పొరేషన్ క్వార్టర్స్ నిర్మించినవి.

రాష్ట్రమహాసభకు ఖమ్మం నుంచి ప్రత్యేక బస్సు

ఖమ్మం, నవంబరు 19

జూనెల 27 వ తేదీ నుండి విశాఖపట్టణంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 13వ మహాసభకు ఖమ్మం నుంచి ప్రత్యేక బస్సు బయలు దేరుతుంది. జిల్లానుండి మహాసభకు వెళ్ళే ప్రతినిధులు రాసుకోసు ధార్థి ఇచ్చిన 40 రూపాయలు వెంటనే ఖమ్మం ఆఫీసులో చెల్లించాలి బస్సు నవంబరు 26 వ తేదీ ఖమ్మం నుండి బయలు దేరుతుంది. ప్రతినిధులు 25 వ తేదీ రాత్రికి ఖమ్మంచేరుకోవాలి కొత్తగూడెం, ఇల్లెందు, ఖమ్మం, మధిర తాలూకాల ప్రతినిధులకు మాత్రమే ప్రత్యేక బస్సులో వెళ్ళేందుకు ఏర్పాట్లు చేయబడినవి.

(పి.పి.)

రాష్ట్రమహాసభకు ఖమ్మం నుంచి ప్రత్యేక బస్సు

ఖమ్మం, నవంబరు 19

జూనెల 27 వ తేదీ నుండి విశాఖపట్టణంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ 13వ మహాసభకు ఖమ్మం నుంచి ప్రత్యేక బస్సు బయలు దేరుతుంది. జిల్లానుండి మహాసభకు వెళ్ళే ప్రతినిధులు రాసుకోసు ధార్థి ఇచ్చిన 40 రూపాయలు వెంటనే ఖమ్మం ఆఫీసులో చెల్లించాలి బస్సు నవంబరు 26 వ తేదీ ఖమ్మం నుండి బయలు దేరుతుంది. ప్రతినిధులు 25 వ తేదీ రాత్రికి ఖమ్మంచేరుకోవాలి కొత్తగూడెం, ఇల్లెందు, ఖమ్మం, మధిర తాలూకాల ప్రతినిధులకు మాత్రమే ప్రత్యేక బస్సులో వెళ్ళేందుకు ఏర్పాట్లు చేయబడినవి.

(పి.పి.)

రాజ్యసభలో

రైల్వేసమ్మెలో పాల్గొన్న కార్మికులపై పగసాధింపు చర్యలకు స్వస్తిచెప్పాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం తక్షణమే అమలుజరపాలని రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్య నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా డిమాండ్ చేశారు

నేడు రాజ్యసభలో సావధాన తీర్మానంపై చర్చలో పలువురు పాల్గొన్నారు.

ప్రసంగించిన వారిలో ఎక్కువమంది సభ్యులు శ్రీ భూపేష్ డిమాండుకు జత పరచారు

రైల్వే కార్మికులపై 7018 శేషులు పెండింగులో వున్నాయని వారిపై శేషులను ఉపసంహరించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాల శేషులు ఉపసంహరణకు సమానంగా ఉన్నప్పటికీ రైల్వేలాభ అర్థం పడుతున్నదని ఆయన విమర్శించారు.

చక్కెర కార్మికులకు రు. 100 అదనపు డి.ఎ.

కార్మిక శాఖ మంత్రి ప్రకటన

హైద్రాబాదు, నవంబరు 19

రాష్ట్రంలోని నాలుగు ప్రధానమైన చెక్కెర మిల్లులలో పనిచేసే కార్మికులకు బోనస్ 2 100 మందికి తమ నెల నుండి నెలకు రు 30 చొప్పున ఇవ్వబడ ఒకటవ తేదీ నుండి మరో రు. 20 లు, అధనంగా కడుపునిండ్యం అవిస్తుందని కార్మిక శాఖ మంత్రి శ్రీ జి అంజయ్య నేడు అసెంబ్లీలో తెలిపారు

ఉయ్యూరులోని కె. సి. పి. కంపెనీలోని ఆంధ్ర సుగర్స్, దాగల్లులోని వి వి యస్ సుగర్స్, చెల్లూరులోని సర్వరాయ సుగర్స్ మేనేజ్‌మెంటులు మరియు వర్కర్స్ యూనియన్‌ల మధ్య ఈ మేరకు రాష్ట్ర లేబర్ కమిషనర్ సమక్షంలో ఒప్పందం జరిగిందని మంత్రి అన్నారు.

తొలుతయూనియన్ సమక్షంలోకూడ మేనేజ్‌మెంట్లు సమావేశాన్ని ఏర్పాటుచేశారని, లేబర్ కమిషనర్‌ను చైర్మన్‌గా,యూనియన్ మేనేజ్‌మెంటులు ప్రతినిధులను ఖరారు చారని అధికారులను సభ్యులుగా ఒక కమిటీని నియమించడం జరిగిందని మంత్రి అన్నారు

కాశ్మీర్‌లో మైనస్ 4.2 డిగ్రీల ఉష్ణోగ్రత

శ్రీనగర్, నవంబరు 19

కాశ్మీర్‌లోయలోని శ్రీనగర్ తదితర ప్రాంతాలలో నేడు ఉష్ణోగ్రత మైనస్ 4.2 సెంటిగ్రేడ్ డిగ్రీలకు పడిపోయింది.

గరిష్ట ఉష్ణోగ్రత కూడా 18 డిగ్రీలకు పడిపోయింది నవంబరు మధ్యలో సగిష్ట ఉష్ణోగ్రత 16.4 డిగ్రీలకు వుంది.

నవంబర్ 20 న ఆకాశవాణి కార్యక్రమాలు

విజయవాడ, నవంబరు 19

నవంబరు 20 న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ గోదావరి నదిపై రైల్-రోడ్డు సంకేత ప్రారంభ కార్యక్రమంలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం అరోజున ఈ క్రింది ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది.

ఉదయం 9-10: "కొండనుండి దరి జారా - గోదావరిలో దరిని - సంగీతరూపకం 9 35 "గోదావరిపై కొత్త సంకేతం" ప్రత్యేక రూపకం, 10-05: రోడ్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంపై ప్రత్యక్ష వ్యాఖ్యానం, 10-20: రైలుబ్రిడ్జి ప్రారంభోత్సవంపై ప్రత్యక్ష వ్యాఖ్యానం రాత్రి 9-15: రాజమండ్రిలో ఆరోజు ఉదయం జరిగిన బహిరంగసభపై ప్రత్యేక రేడియో నివేదిక.

కేరళ విద్యుత్ సర్వీసులో సమ్మెలు, లాకౌట్స్‌పై నిషేధం

న్యూఢిల్లీ, నవంబరు 19

కేరళ ప్రజలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే సర్వీసులో ఆదివారంనాడు సమ్మెలు, లాకౌట్లను నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీచేసింది.

విశాలాంధ్ర

1974 నవంబరు 20 బుధవారం

గోదావరి రైలు-రోడ్డు వంతెన

ఆసియాలోకల్లా పెద్దదైన గోదావరి రైలు - రోడ్డు వంతెనకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ప్రారంభోత్సవం చేయడంతో మనదేశంలో రైలు-రోడ్డు రవాణా సదుపాయాల అభివృద్ధిలో ఒక నూతనదశ ఏర్పడుతూంది. రాష్ట్రంలో వర్షకవాణిజ్యాల పెంపుదలకుకూడా యీ వంతెన ఇతోధికంగా తోడ్పడుతుంది.

ఉభయగోదావరిజిల్లాలనుకలుపుతూ ఇదివరకు గోదావరి పాయలపై నిర్మించబడిన సిద్ధాంతం-ఆలమూరు వంతెనలజ్ఞాపకాలు తొలిసారిగా పంటలనీను ల్గయిన కోనసీమకు సరావరి రవాణా సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు కొవ్వూరు-రాజమండ్రిమధ్య తూ రైలు-రోడ్డు వంతెనద్వారా రోడ్డు సంబంధాలుకూడా ఏర్పడటంతో జాతీయ రహదారిలో 26 సైళ్ళుచుట్టుతగ్గుతుంది.

మద్రాసు-హౌరాల మధ్య; గూడూరు-జాల్తేరు సెక్షన్ జంటరైలుమార్గంలో భాగంగా కృష్ణా, గోదావరి నదులపై రెండవ రైలువంతెనలు నిర్మించవలసిన అవసరం ఏర్పడింది కొవ్వూరు-రాజమండ్రి మధ్య గోదావరిపై రెండవ వంతెనను కేవలం రైలువంతెనగా మాత్రమే నిర్మించబానికి రైల్వేశాఖ వారు తలపెట్టడంతో ఉభయగోదావరి జిల్లాల ప్రజలు తీవ్ర ఆందోళనజరిపి దీనిని రైలు-కమ్ రోడ్డు బ్రిడ్జిగా మార్పించగల్గారు. అదనంగా స్వల్పఖర్చుతో రైలు-రోడ్డు మార్గాలు రెండూ నిర్మించడమే అన్నివిధాల ప్రయోజనకరమని నేడు తుల్యమైంది.

ఐక్య ప్రజాందోళనద్వారా యీ వంతెనను సాధించుకొన్నట్లే, గోదావరిపై బ్యారేజ్ సత్వర నిర్మాణాన్నికూడా సాధించుకోవలసిన అవసరం వుంది.

గోదావరి ఆనకట్ట నీటిలువారి వీక్షణంలోనైనా కూలిపోయే ప్రమాదస్థితిలో వుంది బ్యారేజ్‌ని సత్వరం నిర్మించకపోతే ఉభయగోదావరి జిల్లాల్లో 12 లక్షల ఎకరాల మెరట్టు పంట, నాల్గు లక్షల ఎకరాల రెండవపంట-మొత్తం 20 లక్షల టన్నుల ధాన్యం పంటకు తీవ్రమైన విపత్తు ఏర్పడుతుంది. బ్యారేజ్ నిర్మాణంజరగాలని నిర్ణయించి పదేళ్ళుదాటుతూంది. మొదట రు. 23 కోట్లు వ్యయం అంచనావేస్తే యిప్పటి అంచనాల ప్రకారం రు 50 కోట్లు అవుతుందని, తూ. ఖర్చు రు. 70 కోట్లకుకూడా పెరగవచ్చునని తెలుస్తూంది.

రాష్ట్ర ప్రభుత్వం రైతులవద్దనుండి బ్యారేజ్ లెవీ ఒక వైపున వసూలుచేస్తోంది కానియింతవరకు చురుకుగానిర్మాణం జరగడంలేదు బ్యారేజ్ నిమిత్తం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు తరచునిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంచేయడం క్షంతవ్యం కానివిషయం బ్యారేజ్ నిర్మాణ వ్యయంలో అధికభాగం తాము రుణంగా యివ్వగలమని ప్రపంచ బ్యాంకు సంసిద్ధత తెలిపినప్పటికీ, నిధులనుసంపాదించడంలో రాష్ట్రప్రభుత్వాలు యింతవరకు కృతకృత్యం కాలేకపోవడం శోచనీయం.

కృష్ణ ఆనకట్ట కొంతభాగం కొట్టుకొనిపోయిన తరువాతకాని ప్రకాశం బారేజ్ నిర్మాణం ప్రారంభం కాలేదు. అట్టి ప్రమాదం గోదావరి ఆనకట్టకుకూడా సంభవించకుండా తగు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం మేలకువ తెచ్చుకుంటుందనీ అందుకు తగు వత్తిడి తేవడానికి ప్రజానీకం ఆందోళన సాగించుతారనీ ఆశించుతున్నాం.

గాసుగుపాడు భూస్వామి దౌర్జన్యం

రైతుసంఘ కార్యకర్తలపై

జనగాం, నవంబరు 15

తరంగల్లు జిల్లా జనగాం తాలూకా గానుగుపాడు గ్రామ భూస్వామి, పోలీసు పటేలు రాంరెడ్డి, గ్రామ రైతు సంఘ నాయకులను తొలగదీసికొనుటకు తన కాడి గుంపుతో దాడి చేయించాడు. గత 20 సంవత్సరాల నుండి గ్రామంలో ఈ పోలీసు పటేలు రాంరెడ్డి ప్రజాపీడనంపై తన పెత్తనాన్ని నిరాటంకంగా సాగించుతూవచ్చాడు. రాంరెడ్డి దూరగాలనుండి రైతువడి స్వేచ్ఛా జీవుడు కావడంతో కొనసాగిన గ్రామంలో రెండు వందలమంది రైతుసంఘంలో పట్టుబాగా చేరారు. గ్రామంలో రైతు సంఘం తరఫున అక్టోబరు 31 వ తేదీన జరిగినసభ జరుగుతుండనీ, సభకు శ్రీ శ్రీ అడుప్ల రామచంద్రారెడ్డి వస్తున్నట్లు కరపత్రాలుపంచి గ్రామంలోను, పరిసరగ్రామాలలోను ప్రచారం చేస్తున్నారు.

రైతు సంఘమన్నా, కమ్యూనిస్టుపార్టీ అన్నా గ్రామంలోకి రానిస్తే తన పెత్తనం, దోపిడీ పోగడని, పెత్తందారు రాంరెడ్డి విజయకరమిరోజు తనగుండాలకు బాగా బాగుబోయించి, రైతుసంఘ నాయకులను కొట్టించేందుకు కార్యక్రమం చేసుకున్నాడు. గ్రామ రైతు సంఘ నాయకులు రాంరెడ్డి కుట్ర కనిపెట్టి, రైతు సంఘంనుండి, వారి కుటుంబాలవారు నాలుగైదుమందికలుసుకుని వేరే ప్రదేశానికి వెళ్ళి కమీ పూట గుడించుకొని తిరిగి వస్తున్నారు. ఇదిగైన జాబను ఇరు వైపుల కంచెట్లు వున్న ప్రదేశం రాంరెడ్డి, అతని గుండాలు పొంచి వుండి, రైతుసంఘ సమూహంపై పడి కర్రలతో దాడుకు మొదలుపెట్టారు. ఆ దెబ్బలకు గ్రామ మాజీ సర్పంచి తలపై బలమైన గాయం తగిలి పడిపోయాడు. దానిపై రైతు సంఘంవాలుతిరగబడిగూండాలదేబలందుగల కర్రలను లాగుకొని ప్రతిఘటింపబాగా, తన్నుకొని పరుగెత్తుతూవున్న వారందరూ కారికి బుద్ధి చెప్పాలనోయారు. ఈ కొట్లాటలోను రాయి కత్తుల ఘర్షణలో పోలీసు పటేలు హోదాలో వారిలో ఒక ఇంట్లోకొచ్చి రక్షణ తీసికున్నాడు.

గానుగుపాడులోని కాంగ్రెసు, మార్క్సిస్టు పార్టీ అనుకూల వర్గాలవారిని ఊరి నుండి తరిమేశాడు. పోలీసు పటేలు రాంరెడ్డి జనగాం, వరంగల్లు, హైద్రాబాదు నెళ్ళి కాంగ్రెసు నాయకులు, సంప్రదించి అధికారులదగ్గిర గ్రామ రైతు సంఘ నాయకులపై కల్పిత కేసులు పెట్టించే ప్రయత్నంలో వున్నట్లు తెలుస్తోంది. అక్టోబరు 26 వ తేదీన గానుగుపాడు గ్రామంలో పోలీసు పటేలు రాంరెడ్డి జరిపిన అమానుషత్వం గురించి విచారించి అతనిపై, అతని అనుచర గూండాలపై తగు చర్య తీసుకోవలసిందిగా రాష్ట్ర రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అడుప్ల రామచంద్రారెడ్డి, ఎన్. మోహనరావు (వరంగల్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి) ఆర్. మల్లారెడ్డి (జాలూకా రైతుసంఘ కార్యదర్శి) పోలీసుమంత్రికి, జి.జి.కి, జిల్లా కలెక్టరు, యస్.పి. మొదలగు అధికారులకు మెమొరాండాలు పంపారు.

గానుగుపాడులో సమంబరు 11 వ తేదీన పెద్ద ఊరేగింపు జరిగింది. జనిశాంగనపల్లి శ్రీ అడుప్ల రామచంద్రారెడ్డి గ్రామంలో కాంగ్రెసు గూండాలచేత అవమానకరం గావించి, కాంగ్రెసు పెద్దలు చేసేమోసం చెప్పి, అధికారులపై పత్రికి తెచ్చి గ్రామ ప్రజా నీకంపై కల్పిత కేసులుపెట్టించే యత్నంలో వున్నట్లు తెలుస్తోందనీ, అయినప్పటికీ సంఘటిత శక్తికో అతని దురాగతాలను ఎదిరించవలసినదిగాను, రైతు సంఘం, కమ్యూనిస్టు పార్టీలు గ్రామ ప్రజలకు అండగా వుంటాయని హామీ యిచ్చారు.

చేనేత బట్టల నిల్వుల విడుదలకై ఆందోళన

29న చల్లపల్లిలో సమీకరణకై

శ్రీ పుత్సల సత్యనారాయణ విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 19

మాస్టర్ వీవర్స్ రంగంలోనూ, సహకార రంగంలోనూ చేరుకపోయిన దాదాపు రు. 10కోట్ల విలువగల చేనేతబట్టల విడుదల కై ఈనెల 29 వ తదినాలూకా చల్లపల్లిలో చేనేతసంఘం, చేనేత కాంగ్రెస్ ల ఆధ్వర్యాన ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించటానికి చేనేత కార్మికుల పెద్ద ఎత్తున సమీకృతకావాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేతసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పుత్సల సత్యనారాయణ నేడు ఒక ప్రకటనలో కోరారు

చేనేతసంఘం, చేనేత కాంగ్రెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమీకరణను జయప్రదంచేయటానికి తిని, నిండరు, రేపల్లె జాలూకాలనుండి 10 వేల మంది చేనేతకార్మికులను సమీకరించాలని, ఈ కార్య ఆందోళనకై క్రింది స్థానాలనుండి శక్తివంతకలకుండా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తక్షణ పరిష్కారాలను ప్రభుత్వం పరిష్కరించుకున్న పక్షంలో ఉదాహరిస్తూ రెండు సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చేనేత బట్టల కొనుగోలుకు కేంద్రం రు. 9 కోట్లు యిచ్చిందనీ, ఎలిమిని సంవత్సరాల క్రింద మన రాష్ట్రప్రభుత్వానికి రు 9 కోట్ల మేరకు నిల్వవున్న లీడింగ్ మద్రాసు బట్ట కొనుగోలుకు సహాయం చేసిందనీ, యింకా 1969 లో తుఫాను సంవత్సరంగా మన రాష్ట్రానికి బట్టల నిల్వల కొనుగోలుకు రు. 2 కోట్లు యిచ్చిందనీ అయన క్రింద మన రాష్ట్రప్రభుత్వానికి రు 9 కోట్ల మేరకు నిల్వవున్న లీడింగ్ మద్రాసు బట్ట కొనుగోలుకు సహాయం చేసిందనీ, యింకా 1969 లో తుఫాను సంవత్సరంగా మన రాష్ట్రానికి బట్టల నిల్వల కొనుగోలుకు రు. 2 కోట్లు యిచ్చిందనీ, ఎలిమిని సంవత్సరాల

హిందూమహాసముద్రంలో సెంటో నౌకావిన్యాసాలు ప్రారంభం

"అతిథి"దేశంగా పాకిస్తాన్ పాల్గొంటున్నట్లు ప్రకటన

అంకారా, నవంబరు 19

సెంటోకూటమి దేశాలైన పాకిస్తాన్, ఇరాన్, టర్కీ, బ్రిటన్, అమెరికాలు నేడు హిందూమహాసముద్రంలో పెద్దయెత్తున నౌకా సైనిక విన్యాసాలు ప్రారంభించాయి

హిందూమహాసముద్రంలో యింత పెద్దయెత్తున నౌకావిన్యాసాలు జరపటం యిదే ప్రథమమని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనలో తెలియచేశారు

ఈ నౌకా విన్యాసాలలో పాకిస్తాన్ నౌకాదళం అతిథిగా పాల్గొంటున్నదని సెంటో కూటమి ప్రకటన తెలిపింది ఈ నౌకా విన్యాసాలకు "మిడ్ లింక్ 1974" అని పేరుపెట్టారు.

ఈ విన్యాసాలు సెంటో సైనిక, శిక్షణ వార్షిక కార్యక్రమంలో భాగమని, సభ్య దేశాల నౌక, వైమానిక దళ విభాగాలు ఒకరితోఒకరు సహకరించుకునేందుకు అపారమైన అవకాశాన్ని కల్పిస్తుందని ప్రకటన తెలిపింది.

ఈ విన్యాసాలు నవంబర్ 30 వ తేదీ వరకు కొనసాగుతాయి.

యుద్ధస్థాయి పరిస్థితులను సృష్టించి జలాంతర్గామి విధ్వంసక, విమానరక్షణమందుపాల్గొనే మొదలైన సైనిక కార్యక్రమాలనునిర్వహించటం జరుగుతుంది.

ఈ విన్యాసాలలో పాల్గొంటున్న వాటిలో రెండు అణు జలంతర్గాములు, విమాన వాహక నౌక మొదలైనవి వున్నాయి.

చక్కెర పరిశ్రమ జాతీయం సమస్య

లోక్‌సభలో మంత్రివివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18

చక్కెర పరిశ్రమ విచారణ కమిషన్ సిఫారుసుల దృష్టిలో వుంచుకొని చక్కెర పరిశ్రమను జాతీయం చేసే సమస్య యింకా ప్రభుత్వ పరిశీలనలో వుందని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ తెలియ చేశారు

మరొక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా జవాబిస్తూ చక్కెరపై ప్రస్తుతమున్న పౌష్టిక నియంత్రణను ఎత్తివేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని తెలిపారు.

పట్టణ ఆస్తుల పరిమితి బిల్లు

పట్టణ ఆస్తుల పరిమితి బిల్లును సాధ్యమైనంత త్వరలో ప్రవేశపెట్టడం జరుగుతుందని నేడు లోక్‌సభలో గృహ నిర్మాణ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ మోహన్ ధారియా తెలిపారు.

సభను తప్పుత్రోవను పట్టించే ఉద్దేశ్యంలేదు

1974 సెప్టెంబర్ 6 తేదీన సభలో 1972 లో కాన్పి సంస్థలను జాతీయం శాస్త్రీ సెమ్మలు మంజూరు చేసిన సందర్భంలో కాను విదేశవాణిజ్యశాఖ మంత్రిని కాదని ప్రకటించడం సభను తప్పుదారిని పట్టించే ఉద్దేశ్యంగాదని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో తెల్పారు

సభకు సంబంధించిన పత్రం తనదగ్గరకు వచ్చినప్పుడు అందులో 1972 కు బదులు 1970 గా సరిదిద్దడం జరిగిందని, 1970 జనవరిలో విదేశ వాణిజ్యశాఖ మంత్రిగా తాను లేనని స్పష్టంచేయడానికే ఆ విధంగా చేయడం జరిగిందని తెల్పారు

డి. డి. టి. వినియోగం

దోమల సంహారానికి, వ్యవసాయ కార్యక్రమాలకు డి. డి. టి. ని వినియోగించడం కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని నేడు లోక్‌సభలో తెలపడమైంది

డి డి టి ని వుపయోగించటంవలన సంభవించే సమస్యలను, దుష్ఫలితాలను జేరీ వేసుకొన్న తరువాత ఎన్నిశాఖలు ఎక్కువగా వున్నాయని భావించడం జరిగిందని తెలపబడింది.

బీహారు జైళ్ళ పరిస్థితిపై విచారణ కమిటీ

బీహారులో జైళ్ళలోవున్న అమానవీయ పరిస్థితిని పరిశీలించుటకు పార్లమెంటరీ కమిటీని నియమించాలని నేడు రాజ్యసభలో సి ఎల్. డి. సభ్యులు శ్రీ నీతాంసింగ్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు

బీహారులో జైళ్ళు 'నాజీకిరాలు'గా మారాయని ఆయన అన్నారు.

నియోజక వర్గాల పునర్విభజన కమిషన్ పర్యటన

హైదరాబాద్, నవంబరు 18

పార్లమెంటు, శాసనసభ నియోజక వర్గాల పునర్విభజన కమిషన్ డిసెంబరు 7 నుండి 14 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తుంది. పర్యటన సందర్భంగా వివిధ వ్యక్తులు, సంస్థల అభిప్రాయాలు, సూచనలు పరిశీలిస్తారు

కమిషన్ డిసెంబరు 7 వ తేదీ ఉదయం తిరుపతిలోని వెటర్నరీ కాలేజీ ఆడిటోరియం లో సమావేశమై నియోజకవర్గాల పునర్ విభజనకు సంబంధించి నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన వ్యక్తుల, సంస్థల అభిప్రాయాలను, సూచనలను పరిశీలిస్తుంది

డిసెంబరు 10, 11 తేదీల్లో ఉదయం హైదరాబాద్‌లోని జూబ్లీ హాలులో సమావేశమై మహబూబ్‌నగర్, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సంబంధించిన అభిప్రాయాలను, అభ్యంతరాలను పరిశీలిస్తుంది

డిసెంబరు 12 ఉదయం విజయవాడలోని పబ్ కలెక్టర్ ఆఫీసులో సమావేశమై విశాఖ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అభ్యంతరాలను, అభిప్రాయాలను పరిశీలిస్తుంది.

డిసెంబరు 14 న ఉదయం విశాఖపట్టణం జిల్లా ఎరిక్షా హాలులో సమావేశమై విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల అభిప్రాయాలను, అభ్యంతరాలను పరిశీలిస్తుంది.

జైపూర్‌లో ప్రదర్శన

జయప్రకాశ్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యాన

జైపూర్, నవంబరు 18

బీహారులో జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి విరుద్ధంగా కాంగ్రెసుపార్టీ అధ్వర్యాన నేడిక్కడ వేలాదిమందితో పెద్ద ప్రదర్శన జరిగింది

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా, కేంద్ర మంత్రులు శ్రీ చంద్రజిత్ యాదవ్, రాడ్‌బహదూర్, జగన్నాథ్ పహాడియా, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషి తదితరులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు

ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చినవారు పాల్గొన్నారు.

ప్రదర్శన సాగిన అడ్డ కిరోమీటర్ల ప్రాంతాన్ని కాంగ్రెస్‌పార్టీ జండాలతో అలంకరించారు: ఒక్కచోటనలో పలుగు రైదుగురు చొప్పున నడిచారు.

స్వాతంత్ర్యానికే ముప్పు

ప్రజాస్వామ్యం బలహీనపడితే స్వాతంత్ర్యానికే ముప్పు ఏర్పడుతుందని ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ బారువా అన్నారు.

బీహార్ ఉద్యమం వెనుకవున్న శక్తులు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని భావిస్తున్నాయన్నారు.

జయప్రకాశ్ నారాయణ్‌కు అనేక ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసమేలేదు పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ భావాలను కూడ ఆయన బలపరిచారు అని శ్రీ బారువా విమర్శించారు

దేశంలో సామాజిక విప్లవం తీసుకరాలని శ్రీమతి గాంధీ భావిస్తున్నందున, అందుకే కాంక్షవుంది. అమెను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు.

పాట్నా వార్తపై ఖండన

బహిరంగ సభ అనంతరం శ్రీ బారువా పి. టి. ఐ విలేకరితో మాట్లాడుతూ కానవ సభను కాంతకాలం సస్పెండ్ చేసి అవకాశం వున్నదని తాను చెప్పినట్లు వచ్చిన వార్తలను ఖండించారు

'కానవసభను సస్పెన్షన్‌లో వుంచి ప్రతిపాదన పరిశీలనలో వున్నదా అని విలేకరులు ప్రశ్నించగా "ఆ విషయం తెలియదని" సమాధానమిచ్చాను" అని శ్రీ బారువా అన్నారు

పాక్షికంగా నాగపూర్ బంద్

నాగపూర్, నవంబరు 18

పాక్షికంగా జరిగిన నాగపూర్ బంద్ సందర్భంగా 38 మంది వ్యక్తులను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

విదర్భ రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ మహావిదర్భ రాజ్యసంపర్క సమితి 24 గంటల బంద్‌కు నిన్న పిలుపిచ్చింది.

వ్యాపార సంస్థలు మూతపడినప్పటికి పారిశ్రామిక కేంద్రాలపై బంద్ ప్రభావం లేదని, 90 శాతం కార్మికులు ఫ్యాక్టరీలకు హాజరయ్యారని అధికారులు అన్నారు

అలాగే ప్రభుత్వ కార్యాలయాలలోకూడా మామూలుగానే వున్నది

వాణిజ్య సంస్థలను మూసివేయకపోవడం దిగా సంఘ వ్యతిరేకశక్తులు బెదిరించారని పోలీసులు తెలిపారు.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ మార్పుకు ఐక్య పోరాటాలు

రఘువాధరెడ్డి పిల్లుడి

పోస్పేట, నవంబరు 17

సంపన్నవర్గాల దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, విద్యార్థులు ఐక్యంగా పోరాడినప్పుడే పెట్టుబడిదారీఆర్థికవ్యవస్థను మార్చగలమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘువాధరెడ్డి నేడిక్కడ అన్నారు.

కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల మహాసభను ప్రారంభించుతూ 27 ఏండ్ల స్వాతంత్ర్యానంతరం దేశంలోని 50 శాతం ప్రజలు దుర్భర దారిద్ర్యంలోనే బ్రతుకుతుండగా పేదలు మరింత పేదలుగాను, ధనికులు మరింత ధనికులు గాను మారారని ఆయన అన్నారు.

ధాన్యం లారీ పట్టివేత

హైద్రాబాద్, నవంబరు 18

మహబూబ్‌నగరం జిల్లాలోని తర్నూలు జిల్లాకు అక్రమంగా 100 అస్తాల వరి ధాన్యాన్ని రవాణా చేస్తుండగా అలంపూర్ వద్ద విహారాశ అధికారులు నిన్న పట్టివేశారు

ధాన్యంతోపాటు లారీని వారు స్వాధీనపరచుకున్నారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లతో సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి అలంపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

స్మగ్లర్లపై చర్యకు సమగ్ర శాసనం

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా డిమాండ్

న్యూఢిల్లీ, నవంబర్ 19

స్మగ్లర్లపైన వారి రాజకీయ యజమానులపైనా కఠిన చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం వైఫల్యాలను సంబంధించి తాను ప్రవేశపెట్టిన బహుమతి తీర్మానానికి అనుమతివ్వాలనివిన్నలోక్‌సభలోశమ్యూనిస్టుపక్ష నాయకులుశ్రీఇంద్రజిత్‌గుప్తాడిమాండ్ చేశారు

రాష్ట్రపతి ఉత్తర్వును దుర్వినియోగం చేసేఅవకాశం వున్నదని, అయితే పారిశ్రామిక కారణాలపై అనేకమందిస్మగ్లర్లను కోర్టులు విడుదల చేస్తున్నాయని అన్నారు "ఈ స్మగ్లర్లను విడుదలచేయాలని సభలోని ఇతర సభ్యులవారు విజ్ఞప్తి చేస్తారని నేను అనుకోను అందులని మొత్తం స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు, స్మగ్లర్లను ప్రోత్సహించే రాజకీయ నాయకులను, మంత్రులను, అధికారులను పట్టుకునేందుకు మరింత సమగ్రమైన శాసనాన్ని తీసుకురావాలి

"స్మగ్లింగ్ నిర్వహించేవారికి అకార్యక్రమాన్ని కొనసాగించేందుకు ప్రాథమిక హక్కులు అనవసరం. రాష్ట్రపతి ఉత్తర్వు తీసుకురావటంలో పరిమిత ప్రయోజనాన్ని సాధించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లున్నది. ఈ తర్క విరోధమని భావిస్తున్నాను. స్మగ్లర్ల ఆస్తులను కూడ సాధ్యమైనంతవరకు సమగ్ర శాసనాన్ని తీసుకురావాలని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా డిమాండ్ చేశారు.

తంతితపాలా సర్వీసులపై విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 18

తపాలా, టెలికమ్యూనికేషన్ సర్వీసులు నానాటికి దిగజారిపోతున్నాయని నేడు రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులు విమర్శించారు.

ఆ సమస్యపై ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కళ్యాణ్‌రాయ్ తర్కను ప్రారంభించారు.

తపాలా, టెలి కమ్యూనికేషన్ సర్వీసులు నానాటికి దిగజారిపోతున్నాయని తపాలా, టెలి కమ్యూనికేషన్ సర్వీసుల విషయంలో కేంద్రం తూర్పు ప్రాంతంపట్ల బుద్ధిపూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు.

ఇతర సభ్యులు మాట్లాడుతూ టెలిఫోన్ అనారేటర్లు వివిధయుద్యోగాలపట్ల "తలిదండ్రులుగా" వ్యవహరిస్తున్నారని, పిర్యాదులను కూడ చేయడంలేదని టెలిగ్రాం అనుసంధానంలో కూడ వారికి నీతిజ్ఞప్తులను అందజేస్తున్నారని విమర్శించారు

ఒరిస్సాలో థోరియం త్రవ్వక కార్యక్రమం

భువనేశ్వర్, నవంబరు 18

ఒరిస్సాలోని తూర్పు కోస్తాలో థోరియం నిల్వల త్రవ్వక కార్యక్రమం వచ్చే సంవత్సరం ప్రారంభించబడుతుందని నాగ అణు పరిశోధన కేంద్రం డైరెక్టర్ డా హెచ్ ఎన్. సేఠ్నా నేడిక్కడ తెలిపారు

భ్రంబేలో 'థోరియం వినియోగం' అనే అంశంపై జరిగిన గోష్ఠిలో ప్రసంగిస్తూ పశ్చిమ కోస్తాలోకన్న పెద్దదైన ఈ కొత్త థోరియం నిల్వలను బయటకు తీయడానికి ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు.

యురేనియం నుండిగాక థోరియం నుండి న్యూక్లియర్ ఇంధన ఉత్పత్తి వినియోగించడంవల్ల దేశం ఎక్కువ అనుభవంతో వుండటానికి కారణం థోరియం ఎక్కువగా అవసరమేనని నన్నాడు

వచ్చే ఎన్నికల్లో నాయకత్వానికి జయప్రకాశ్ అంగీకారం

పాట్నా, నవంబరు 18

వచ్చే పార్టీపరమైన ఎన్నికల్లో కానవసభ రద్దు ఉద్యమానికి అంకితమైన పార్టీలకు నాయకత్వం వహిస్తానని జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడ ఏర్పాటైన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ పార్టీపరమైన ఎన్నికల్లో ప్రజల తీర్పుకు వదలడమనేంది గా ప్రధాన మంత్రి చేసిన సవాల్‌ను అంగీకరిస్తున్నానని అన్నారు

ఎన్నికల్లో తాను స్వయంగా పోటీచేయక పోయినప్పటికి ప్రస్తుత ఉద్యమంలో మాదిరిగా ప్రతిపక్ష పార్టీలకు మార్గదర్శిగా, నాయకులుగా వ్యవహరిస్తానని అన్నారు.

"వచ్చే ఎన్నికల్లో రెండే పార్టీలు పోటీలు - ఒకటి ప్రస్తుత కానవసభ రద్దు ఉద్యమాన్ని బలపరిచేది, రెండవది వ్యతిరేకించింది అందువల్ల ప్రజలందరూ కళ్ళుమూసుకొని గుడ్డిగా కానవసభ రద్దు ఉద్యమం అనుకూలురే ఓటు చేయాలి"

ఉద్యమాన్ని బలపరుస్తున్న పార్టీలలో జనసంఘ్ సిండికేట్, యస్ యస్ పి యస్ యస్, మార్క్సిస్టు పార్టీ, ఆర్. యస్. ఎస్ లున్నాయని. వ్యతిరేకిస్తున్న వాటిలో కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీ లున్నాయని శ్రీ జయప్రకాశ్ అన్నారు

నేను కూడా కొంతవరకుబలం లేదు ప్రజలు వస్తున్నారు అధికారంలోవున్న వారు సిరిహోసనాన్ని ప్రజలకై బాగా చేయాలనే సందేశాన్ని కాలక్రమం తీసుకు వెళుతున్నది"

జగన్నాథ రథ యాత్రా గర్జన పాట్నా లోనే కాదు ఢిల్లీలో కూడా వినిపిస్తుంది

శ్రీమతి గాంధీ బాగా తెలివైనది రాజకీయవేత్త సంప్రదాయకు యుద్ధభూమిగా ఎన్నికలు వుండాలనే నిజమైన కానీ నేనున్నా నన్నే విషయాన్ని అమె మరచిపోరాదు ప్రజల వాణిని బయటకామె వినలేదు అనిపిస్తే అంతంచేసి మార్పు తీసుకోవడం విస్మరించాలి అని ప్రకటించారు,

జయప్రకాశ్ సమావేశానికి మార్క్సిస్టుపార్టీ హాజరు

ఢిల్లీలో నవంబరు26వతేదీన జయప్రకాశ్ నారాయణ్ ఏర్పాటుచేసిన ప్రతిపక్షపార్టీల సమావేశానికి ఆహ్వానిస్తే మార్క్సిస్టుపార్టీ హాజరవుతుందని తమిళనాడు మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బాలసుబ్రహ్మణ్యం నేడు మదురైలో ప్రకటించారు.

సమావేశానంతరం ఏర్పడే కార్యాచరణ కమిటీలో సిండికేట్, జనసంఘ్, స్వతంత్ర పార్టీలున్న పక్షంలో తమ పార్టీ అందులో కలరదని అన్నాడు యీ పార్టీలు కూడ పెట్టుబడిదారుల ప్రయోజనాలకోసం ప్రాంతీయత్వం వహిస్తున్నాయని తమ పార్టీ భావిస్తున్నదన్నారు.

శ్రీ జయప్రకాశ్ జాతీయ నాయకుడని మార్క్సిస్టుపార్టీ గుర్తించింది. ఆయన ఉద్యమాన్ని అభినందించింది అయినా ఆయనలో కొన్ని విభేదాలున్నాయి అంతేకాక అయన నాయకత్వంక్రింద ఉద్యమాన్ని నిర్వహించే తీరు పట్ల విభేదాలున్నాయి" అని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు

బడ్జెట్ లోటు రు. 450 కోట్లు 1974-75 సంవత్సరంలో

న్యూఢిల్లీ, నవంబరు 18

1974-75 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లోటు రు 400 నుండి 450 కోట్లు వుంటుందని ప్రస్తుత సూచనలను బట్టి తెలుస్తుంది

రెండుదఫాలుగా ప్రవేశపెట్టిన అనుబంధ పద్దులు, ఉద్యోగులకు చెల్లింపతవలసిన కడువుభత్యం పెంపువలన లోటు వుండవచ్చునని భావిస్తున్నారు

ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల్లో కోతలకోసమో అదనపు వనరుల సేకరణ, విత్తంత డిపాజిట్ పథకంవల్లను కొంత మేరకు లోటు తక్కువగా వుండవచ్చును

ఆగస్టులో పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన మొదటిదఫా అనుబంధ పద్దుల అదనపు వ్యయం రు. 352 కోట్లు కాగా తరోజు ప్రవేశపెట్టబడిన అనుబంధ పద్దుల మొత్తం రు. 139.60 కోట్లు.

1974-75 సంవత్సరం బడ్జెట్‌లో కడువుభత్యం చెల్లింపు వ్యయం క్రింద రు 120 కోట్లు ప్రభుత్వం కేటాయించింది అయితే ప్రస్తుతం సంవత్సరంలో చెల్లించాల్సిన అదనపు కడువుభత్యం వ్యయం రు. 332 కోట్లు వుంటుందని గత ఆగస్టులో ప్రభుత్వం భావించింది

1973-74 లో చెందిన కడువుభత్యం, 1974 ఏప్రిల్‌నుండి మొదటి దఫా పెంచిన కడువుభత్యం మొత్తం కలిపితే రు 315 కోట్లకు చేరింది.

ఇంకా మే జూన్, ఆగస్టు నెలలనుండి పెరిగిన కడువుభత్యాన్ని చెల్లించాల్సివుంది. ఈ కడువుభత్యం మంజూరుచేస్తే అందులో సగం నిర్వంద డిపాజిట్ పథకానికి జమ కట్టబడుతుంది

షెడ్యూల్ కులాలు, జాతుల వారికి రక్షణ ఏర్పాట్లు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18

షెడ్యూల్ కులాలు, జాతుల వారికి పూర్తి రక్షణను కల్పించతలపెట్టిందిగా అదికారులకు తిరిగి అదేశాలు జారీచేయటం జరిగిందని, దీనివల్ల వీరి సమస్యలపట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినట్లు ఏర్పడుతుందని ఆశాభావాన్ని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా నేడు రాజ్యసభలో తెలిపారు

షెడ్యూల్ కులాల, జాతుల కమిషనర్ 21 వ నివేదికను రాజ్యసభలో తర్వాత పెడుతూ ఆయన పై విధంగా అన్నారు.

కులతత్వంతో జరిగినవి కాకపోయినప్పటికి హరిజనులకు సంబంధించిన పలువురు గురించి పూర్తి సమాచారాన్ని సేకరించి వారి సేందిగా జిల్లా అధికారులను కోరటం జరిగిందన్నారు.

హరిజనులపై దాడులను ప్రత్యేకంగా పరిగణించబడజాయదని, వీటిపై ఎంపిక చేయబడిన అధికారులచే మాత్రమే దర్యాప్తు జరిపించి దిద్దుతుందన్నారు

ఈ శేషులలో అధికారులు సక్రమ దర్యాప్తు జరపటంలో విఫలమైతే,అధికారులు తీవ్ర అశ్రద్ధను ప్రదర్శించినట్లు భావించటం జరుగుతుందన్నారు

బలహీన వర్గాలకు పూర్తి రక్షణ కల్పించటానికి సంబంధించి రాష్ట్రాలకు కేంద్రం అనేక సూచనలు చేసిందని అయన నన్నాడు

వెనుకబడిన తరగతులకు చెందిన వారికి న్యాయం కలిగేటట్లు చూచేందుకు అన్ని తర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రులకు ప్రధాని లేఖలు వ్రాశారని అయన చెప్పారు.

ఈ నివేదికపై తర్వలో పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బి డి జర్మన్ నివేదికలోని సిఫారుసులను అమలు ఎలా చేయాలని కోరారు పెద్దూలు కులాలు జాతుల కమిషనర్‌కు మరిన్ని అధికారాలివ్వాలని అయన సూచించారు

నాగాలాండ్, మిజోరంలలో గిరిజనుల జీవనదులుగల కారణాలను తెలుసుకునేందుకు ఒక సర్వే జరపాలని శ్రీ యస్. పి ఐరగోయన్ (కాం) కోరారు

సోవియట్ సాయం

న్యూఢిల్లీ నవంబరు 19

అస్సాంలో మానె ఉత్పత్తి పెంచేందుకు కొన్ని అదనపు పరికరాలనిచ్చి, భారత నిల్వంధికి శిక్షణ ఇచ్చేందుకు నిపుణులను పంపేందుకు సోవియట్ అంగీకరించింది

అనకలో సోవియట్ మానె శాఖామంత్రి అస్సాంలో పర్యటించిన అనంతరం ఒప్పందం జరిగినది పెట్రోలియం రసాయనాల శాఖ డివ్యూటీ మంత్రి శ్రీ పి. సి. మాత విన్న రాజ్యసభలో చెప్పారు ఒప్పందం తర్వాత అనేకరకాల పరికరాలకై భారత్ ఆర్డర్ చేసిందన్నారు ఈ విషయమై సోవియట్ నివేదికలు ఇక్కడికి రావడం, మానె సహజాయ కమిషన్‌కు చెందిన 14 మంది శిక్షణకై సోవియట్ పర్యటన జరిగింది

చక్కెరఎగుమతిద్వారా రు. 250 కోట్ల విదేశీ మారక ద్రవ్యం

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చక్కెర ఎగుమతిద్వారా రు 250 కోట్లు విదేశీమారక ద్రవ్యం సంపాయించుకోగలదని భావిస్తున్నట్లు వాణిజ్య మంత్రి శ్రీ డి ఎ. తర్పాయ్ నేడు రాజ్యసభలో తెలియచేశారు

గత సంవత్సరం చక్కెర ఎగుమతి ద్వారా రు 42 కోట్లు ఆర్జించబడింది

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంతకంటే 3 3 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి చేయబడింది అయినన్నారు.

ఈ సంవత్సరం దేశంలో 40 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేయబడుతుందని భావించబడుతుంది. 5వ సంవత్సర ప్రణాళికాంతానికి ఉత్పత్తి శక్తిని 50 శాతం పెంపు చేయటం జరుగుతుంది ప్రస్తుత ఉత్పత్తిశక్తి 43లక్షల టన్నులు అని అయన చెప్పారు

ఓపెన్ మార్కెట్‌లో లెవీయేతర చక్కెర అమ్మకం ద్వారా మిల్లు యజమానులు సంపాదించిన లాభాలు రైతులకు అర్హమయేట్లు ప్రభుత్వం చూడగలదని అయిన హామీ ఇచ్చారు

వచ్చే మూడు, నాలుగు సంవత్సరాలలో ఇరాన్‌కు 5 లక్షల టన్నుల చక్కెరను భారత్ ఎగుమతి చేయగలదని ఒక ప్రశ్నకు సమాధానంగా అయిన చెప్పారు.

ఓపెన్ మార్కెట్‌లో చక్కెర ధర అధికంగా వుందని, లెవీయేతర చక్కెర ధరను కూడా ప్రభుత్వం కంట్రోలు చేయాలని సభ్యులు సభ్యులు కోరారు

లెవీయేతర చక్కెర ధరను ప్రభుత్వం నిర్ణయించలేదని అయినన్నారు.

చక్కెర పరిశ్రమ జాతీయానికి డిమాండ్

చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జడ్ ఎ అహ్మద్ డిమాండ్ చేశారు

చెరకు ఉత్పత్తిదారుల, చక్కెర ఉత్పత్తిదారుల, వినియయదారుల స్థాయిలో ధరలను క్రమబద్ధం చేయాలని అయిన కోరారు

మూర్ఛరోగం; మూఢ నమ్మకం

బెంగుళూరు, నవంబరు 19

మూర్ఛరోగానికి లోనైన వస్తువులు ఉపద్రవం కలిగిస్తాయనివున్న సాధారణ అభిప్రాయం మూఢనమ్మకం మాత్రమే నని ఈ రోగానికి చెందిన అంతర్జాతీయ బ్యూరో ప్రధాన కార్యదర్శి జార్జి బర్డన్, ఆలిండియాఇన్‌స్టిట్యూట్‌లోని మానసిక విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె యస్. మణి నిన్న పత్రికలవారికి చెప్పారు.

మూర్ఛరోగం రెండునిముషాలకన్నా ఎక్కువ వుండదు ఆ తరువాత సరిగానే వుంటారు అని వారు తెలిపారు.

ఈ జబ్బు హెచ్చు తగ్గులను ఉంద్రకళలతో సంబంధం లేదని కూడా వారు స్పష్టం చేశారు.

భారతదేశంలో ఒక కారణ ప్రజలు, పశ్చిమ దేశాలలో అనేకశాతం ప్రజలు ఈ జబ్బుతో బాధపడుతున్నారని శ్రీ మణి తెలిపారు.

మెదడు దెబ్బతినటం, గత జబ్బుల ప్రభావం, ఉద్రిక్తతకు గురి కావటం - ఇవి మూర్ఛ రోగానికి ప్రధాన కారణాలని అయిన అన్నారు.

మెదడులో వచ్చే తరచువాపల్ల తరచుగా మూర్ఛవస్తుంది దీనిని ఒక సాంఘిక సమస్యగా పరిగణించకూడదు. మూర్ఛను చెడు అక్షణంగా భావించకూడదని శ్రీ మణి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రైల్వేలలో పరకుల దొంగతనం

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18

ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో రైల్వేలలో కోటి రూపాయలకు పైగా విలువగల పరకులు దొంగిలించబడ్డాయి

రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జూబా సింగ్ నేడిక్కడ పై విషయం తెలిపారు.

ఈ దొంగతనాలను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోబడుతున్నాయని అయిన చెప్పారు.

స్పాట్ వాల్యుయేషన్ ముగింపు

హైద్రాబాద్, నవంబరు 19

తెలంగాణాప్రాంత ఎస్ ఎస్. సి. పబ్లిక్ సెండరీ పరీక్షల హాలు వాల్యుయేషన్ గత అదివారంతో ముగిసింది

తేదీ 8 వ తేదీన ఆర్ పెయిలయ్యే మ్యాటలో స్పాట్‌వాల్యుయేషన్ ప్రారంభమైంది,

ఎస్ ఎస్ సి పబ్లిక్ సెండరీ పరీక్షల పరిశాలు డిసెంబరులో ప్రకటిస్తారని తెలుస్తున్నది

ఆంధ్రప్రాంత ఎస్.ఎస్ సి పబ్లిక్‌సెండరీ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ కూడా గత అదివారంనాడు పూర్తి అయింది ఆంధ్రప్రాంత స్పాట్ వాల్యుయేషన్ నెల్లూరులో జరిగింది.

టెండరు నోటీసు

R.o.c. No. 34/74 D. 18-11-74

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా విస్సన్నపేట గ్రామ పంచాయితీకి 1974-75 సంవత్సరమునకు కావలసిన (1) ప్రజారోగ్యమునకు సంబంధించిన సామాన్లు, (2) మంచినీటి బావులకు స్టాండుపై గిలకలు, నట్లు, పూతలు వగైరా వస్తువులు చేయుటకు సీల్డు టెండర్లు ది 28.11.74 వ తేదీన వగలు గం 12లకు పంచాయితీ కార్య నిర్వహణాధికారి వారిచే స్వీకరించబడును. టెండరుదార్లు సమక్షమున అదే రోజున తెరువబడును. ప్రతి బిడ్డకు డిపాజిట్టు రు 20/-లు చొప్పున పంచాయితీలో కట్టి రశీదును టెండరుకు జతపరచవలెను. మనియార్డరు, బ్యాంకు డ్రాఫ్టులు చెల్లవు. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనగలరు.

ఇట్లు
జి. సుబ్బారావు,
కార్య నిర్వహణాధికారి,
విస్సన్నపేట పంచాయితీ.

ప్రకటన

నాక్లయింటు విజయవాడ బందరు కాలువ రస్తులు - చింతలపూడి బుచ్చి రంగారావు గారి తరపున యిందు మూలముగా తెలియచేయునది ఏమనగా —

విజయవాడ గాంధీనగరం ఆంధ్ర రత్న రోడ్డులో విన్నబడుతుంటే కొప్పు కోటయ్య, యల్లమందయ్యగారల కాలాకు దోసు నెం. 18.3.-558రు గల దాదా పెంకుటి పహాలా యిల్లును, వాడు గాంధీనగరం కాలువ రస్తులాల యిమ్మడి వెంకటసుబ్బయ్యగార్కి యివ్వవలసిన OS 124/1973 రు. తనకాడిత్రి బాకీ వగైరాల బాకీ తీరుమానం నిమిత్తం అమ్మదూపగా, నాక్లయింటు అరీదుకు తీసుకొని, ది 14.11.1974 వ తారీఖున కంట్రాక్టు క్రాసుకొనియున్నారు. గనుక పదడు కొప్పు కోటయ్య, యల్లమరిదగారలు యెవరైనా బాకీలు యివ్వవలసి వుండే యెడల గానీ యిందును గురించి యెవరైనా ఏ మైనా అక్షేపణలున్న యెడలగాని ది. 27 11 74 లోగా మా ఆఫీసు వేళలో అనగా ఉదయం 7.00—10 00 గంటల సమయములో తెలియపరచి పరిష్కరించుకోగలందు అని యిందు మూలముగా తెలియజేయడమైనది - అట్లు గడువులోగా తెలియపర్చని బాకీలు వగైరాలు నాక్లయింటుకు గాని, నాక్లయింటు అరీదు చేసిన అప్పటికిగాని సంబంధ వాద్యతలు వుండవని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

కాకరపర్తి వెంకటేశ్వర్లు,
బి ఏ బియర్స్ అడ

కావలెను

ఒక ప్రసిద్ధి చెందిన క్రిమిసంహారక మందులు తయారుచేయు సంస్థ ఆంధ్ర తెలంగాణా ప్రాంతములలోడిస్ట్రిబ్యూటర్లను నియమించుటకు అభిలాషకల్గి వున్నది

పూర్తి వివరాలకు

బాక్స్ నెం. 1000 C/O విశాలాంధ్ర, విజయవాడ-4 కు వ్రాయండి

మెటాలిక్ కాంపొనెంట్స్ వారు వారి

"స్వస్తిక్" హ్యాండ్ రోటరిడస్టర్ మరియు స్ప్రేయర్ లకు

తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ లకు-డిస్ట్రిబ్యూటర్లుగా

మెస్సర్స్ గ్రీన్ రివల్యూషన్ సెంటర్

28, రంగర్స్‌రోడ్, పెరంబూర్, మద్రాసు.600007

బ్రాంచీలు : 42, త్రుసురోడ్, పూనమలై : మద్రాసు-600056

7/78, కప్పితివానిస్ట్రీట్, దిలక్‌బురిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

వారిని నియమించినట్లు సగర్వంగా తెలియజేస్తున్నారు.



తయారుచేయువారు :

METALLIC COMPONENTS Metallic Components

జి.11, ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూరు, మద్రాసు-600058, ఫోను : 60747

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ

టెండరు నోటీసు

నెం. 23/74-75/2614M/తేది 5-11-74

ఈ క్రింది వస్తువులు సప్లయి చేయుటకు ప్రసిద్ధి చెందిన వరములు నుండి అయిటమ్ రేటు కొండర్లు సీలువేసిన కవరుపై టెండరు పేపర్లపై ఈ క్రింది వంటకం దారు ఆఫీసుకు 2-12-74 సాయంత్రం 4.00 గంటల లోపల చేరునట్లు పంపాలి

పూర్తి టెండరుపత్రములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి బి మెకానికల్ డివిజన్ రాజమండ్రి, (ఆంధ్ర) వారినుండి 22-11-74 నుండి 28-11-74 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో (టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 22-11-74) టెండరు షెడ్యూళ్ళ కొరకు ఒక్కొక్క అయిటము నకి రు 5.22 బ్యాంకు డ్రాఫ్టుద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి బి మెకానికల్ డివిజన్ రాజమండ్రి వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇన్విన్‌పేట బ్రాంచి, రాజమండ్రిలో చెల్లింపు బదునట్లు తీసి పంపాలి టెండరు పేపర్లు పోస్టుద్వారా పంపుటకు అవసరంగా ఒక్కొక్క అయిటమ్ నకి రు 5/- బ్యాంకు డ్రాఫ్టుతీసి పంపించాలి పోస్టులలో పోయిన లేదా ఆలస్యం అరిగినా డిపార్టుమెంటువారు బాధ్యులు కారు.

క్ర నెం	పని పేరు	ఇ యం డి	కాల పరిమితి
1	వివిధ సైజులలో కప్లింగ్‌లతో జి ఐ పైపులు	మెటీరియల్ మొత్తం అరీదులో 2½ శాతం	15 రోజులు
2.	వివిధ సైజుల స్టెడ్ వివరంతో హూపపైపు	తిరో	తిరో
3	పుట్ వాల్వ్స్, స్లూయిస్ వాల్వ్స్ పిర్ వాల్వ్స్, రిఫ్లెక్స్ వాల్వ్స్, కప్లింగ్స్, నిప్పర్స్, బెండ్స్, ఎల్‌బోస్, టీస్ రెడ్యూసర్స్ లాంటి వివిధ సైజుల పైప్స్ స్పెషల్స్	తిరో	తిరో

(సం.) పి. వాగేంద్రరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
జి బి మెకానికల్ డివిజన్,
రాజమండ్రి.

ఆసియా అద్భుతము!

నేడే ఉదయం 11-16 గంటలకు

శ్రీ యల్. యన్. మిశ్రా (రైల్వే మంత్రి) మరియు శ్రీ జె. వెంగళరావు (ఆం ప్ర. ముఖ్యమంత్రి) గార్ల సమక్షంలో

గౌ॥ శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ (భారత రాష్ట్రపతి)

రాజమండ్రివద్ద ఆసియాలోకెల్లా పొడవైన

రైల్ కం రోడ్డు బ్రిడ్జి (2.9 కి. మీ)కి ప్రారంభోత్సవం చేస్తారు

ఇది పూర్తిగా మొదటిసారి భారతీయ సాంకేతిక పరిజ్ఞానంతోను, స్వదేశవస్తువులతోను నిర్మించబడింది

దక్షిణమధ్యరైల్వే మరియు ఆంధ్రప్రదేశ్ ఏ రట్లు డి (రోడ్సుఅండ్ బిల్డింగ్స్) శాఖవారిచే జారీచేయబడింది

సత్తెనపల్లి తాలూకా వార్తలు

కిరోసిన్ కొరత

సత్తెనపల్లి, నవంబరు 19

సత్తెనపల్లి తాలూకాకు ఇది వరలో 150 వేల లీటర్ల కిరసన్ సప్లై చేసేవారు ఇపుడు 30 వేల లీటర్లు మాత్రమే సప్లై చేస్తున్నారు. అనగా 1/5 వంతు మాత్రమే. 30 వేల జనాభా కలిగిన పట్టణానికి, 3 లక్షల జనాభా కలిగిన తాలూకాకు యీ కిరోసిన్ ఏ మాత్రం చాలదు

సత్తెనపల్లి తాలూకా వెనుకబడిన ఎరియాను చెందినది 132 గ్రామాలున్నాయి 100 గ్రామాలలో కరెంటులేదు మిగిలిన వాటికి ఉన్నా తగినంత వాడుకొనుటకు వీలు లేదు గ్యాస్ స్టౌలు వున్నవారికి కాల్ గ్యాస్ సప్లయి అసలేలేదు కర్రెలు రు 2.00 నుండి రు 2.50 వరకు అమ్ముతున్నారు

అందుచేత సత్తెనపల్లి తాలూకాకు కిరోసిన్, కోటా పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

ప్రమోదా అర్ట్స్ సంస్థ వారిచే రంగస్థల శంకుస్థాపన

సత్తెనపల్లి పంచాయితీ సమితి ప్రాథమిక పాఠశాల ఆవరణలో రంగస్థల నిర్మాణానికి యీనెల 9 వ తేదీన స్థానిక నాగార్జున సాగర్ కాల్వల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె వి వి. యల్. సుబ్బారావు శంకుస్థాపన చేశారు. డాక్టరు శ్రీనివాసదాస్యులు సందేశం యిచ్చారు

సంస్థ అధ్యక్షులు శ్రీ జి యస్ ఆర్. ఆంజనేయులు (స్థానిక స్టేట్ బ్యాంకు మేనేజరు), సంస్థ సెక్రటరీ శ్రీ యస్. లక్ష్మణరావు (స్టేట్ బ్యాంకి సత్తెనపల్లి) సూట్లాడుతూ ప్రమోద ఆర్ట్సు సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆరుగు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా యీ నెల 24 వ తేదీన సైన్ ఆర్ట్సు థియేటర్స్, బాపట్ల వారిచే "సంసం చెక్కిన శిల్పం" నాటకం యిదే రంగస్థలంపై ప్రదర్శింప బడుతుందని చెప్పారు.

ఈ రంగస్థల శంకు స్థాపనకు, స్థానిక లక్ష్మీటాకీసు, సూర్యాటాకీసు ప్రొప్రయిటర్లు, దాక్టర్లు లాయర్లు వ్యాపార ప్రముఖులు విరాళాలు యిచ్చారు

రైల్వే స్టేషన్ రోడ్డు దుస్థితి

సత్తెనపల్లి నుండి రైలు స్టేషనుకు పోవురోడ్డు (సుమారు 4 ఫర్లాంగులు) అంతా రాళ్ళగుట్టలతో నిండి వుంది రోడ్డుప్రక్కన కరెంటు స్తంభాలున్నాయి కాని ఏటవాళ్ళు రోజుగూడా అని వెళగవు పట్టణంలో మంచి కరెంటు సక్రమంగా వుండుటలేదు

రైల్వేస్టేషనుకు సమీపంలో పాఠశాల వుంది పాఠశాలలో 200 మంది బాలబాలికలు చదువుతున్నారు. ఈ రోడ్డు దుస్థితి కారణంగా బాలబాలికలు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

క్రోసూరులో స్టేట్ బ్యాంకు బ్రాంచి

సత్తెనపల్లికి 10 కిలోమీటర్ల దూరంలో వున్న క్రోసూరులో సత్తెనపల్లి బ్రాంచి కంట్రోలులో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పబ్ ఆఫీసు శ్రీ బాలాజీ గోపాలకృష్ణయ్య ప్రారంభోత్సవం చేశారు

రాజాబాల్లెం పంచాయితీసమితి ఉపాధ్యక్షులు శ్రీ బొల్లిశెట్టి శేషయ్య అధ్యక్షత వహించారు సత్తెనపల్లి స్టేట్ బ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ జి ఎస్ ఆర్, ఆంజనేయులు గ్రామాలలో బ్యాంకులను నెలకొల్పడంలో ఉద్దేశాలను వివరిస్తూ, క్రోసూరు చుట్టుపట్ల గ్రామాలప్రజలు తమ పొదుపు డబ్బాన్ని బ్యాంకులలో దాచుకోవలసిందిగాను, వ్యవసాయాభివృద్ధికి చిన్న తరహా పరిశ్రమలకు, వ్యాపారానికి తక్కువ వడ్డీతో బ్యాంకు సహాయం అందజేస్తామని చెప్పారు

శ్రీ యు తు ఐ యం దక్షిణామూర్తి, అనుమల అమరారెడ్డి, బి వెంకటేశ్వరరెడ్డి, శ్రీ కె వెంకటప్పయ్య, ఎం. నరసింహారావు ప్రసంగించారు.

శ్రీ యన్ డి. గజేంద్రన్ వందన సమర్పణ చేశారు.

లారీ ప్రమాదంలో వృద్ధ మహిళ మృతి

సత్తెనపల్లిలో గుంటూరు-మాచర్ల రోడ్డుపై యీ నెల 9 వ తేదీ ఉదయం 11 గంటలకు ఎ ఎ వి 2704 లారీ క్రింద వింతల శ్రీ రామమ్మ (60 సం) అనే శ్రీ వడి వెంటనే మరణించింది సత్తెనపల్లి పోలీసు వారు లారీని, డ్రైవరును కస్టడీలో కి తీసుకొని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేడియో

గురువారం నవంబరు 21

శక 1896 సం. కార్తీక 30

హైదరాబాద్ - (ఎ)

40.4 మీ. (7140 కిలోహెర్జ్)

6.10 భక్తిరంజని: శ్రీ రామేంద్ర సుప్రభాతం తరంగం, నారాయణాచార్యుల కృతులు; 7.15 'కిరాతార్జునీయం' శేషవంతుల నరసింహశాస్త్రి; 7.30 లలితసంగీతం రమణమూర్తి, వీర సత్యవతి, రత్నం, వోలేటి 7.45 సంగీత సుధ - మహారాజపురం సంతానం; 11.45 మాధ్యమిక పాఠశాలకు ఇంగ్లీషుపాఠం 7 తరగతి; 12 05 జయలక్ష్మి బాల సుందరం; 1.10 చిత్రసీమ, తరుణ - జోడు, పెద్దలు మారాలి, పెళ్ళి కానుక చిలకా - గోరింక; 5.30 జయలక్ష్మి బాలసుందరం; 7.45 చిత్రసీమ: మాతృమూర్తి, ప్రేమించి చూడు, పూజా ఫలం, నోము; 8 15 లలిత సంగీతం - ఉషాకాంత్; 8 40 జానపదగేయాలు; 10 00 రంగనాయకి రాజగోపాలన్ - వీణ; 10.30 బాలావరణ సూతవ, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (1380 కిలోహెర్జ్)

6.05 భక్తిరంజని: దేవభక్తి గేయం, నరసింహదాస్ కృతులు, సన్నుతి గీతాలు; 7.30 భక్తి పిర్మ సంగీతం; 7.40 వంగిత శ్రవణ - జానియర్లు; 8.20 డి. బాలాజీరావు - నాదస్వరం; 11.40 మాధ్యమిక పాఠశాలకు; 12.05 వి లక్ష్మి; 1.20 చిత్రతరంగిణి: గాంధీ పుట్టినదేశం నేరము శిక్ష, అందాల రాముడు, 2 10 డి. బాలాజీరావు - నాదస్వరం. 6.20 చిత్ర తరంగిణి వాసుస్థాలు; 6.30 జానపద గేయాలు; 7.45 యువవాణి - లలిత సంగీతం; 9.30 రసమంజరి; 10 00 వి. లక్ష్మి; 10.30 ప్రసార సమాప్తి

ఆర్. యం. యస్. ఉద్యోగుల మహాసభ

విజయనగరం, నవంబరు 17

అఖిలభారత ఆర్. యం. యస్. ఆంధ్ర-సర్కిల్ మెజుల్‌గార్డ్స్, నాల్గవ తరగతి ఉద్యోగుల 14 వ మహాసభ ఉదయం యిక్కడ జరిగింది

ఆంధ్రసర్కిల్‌లోని ఐదు డివిజన్ల నుండి దాదాపు 400 మంది ఉద్యోగులు యీమహాసభలో పాల్గొన్నారు. తంతి, తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ సేవాదాస్ సభను ప్రారంభించారు

ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్ 4వ తరగతి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. జనార్దన్, సహాయ కార్యదర్శి శ్రీ ఎ కృష్ణరంగం, స్థానిక సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యం శేషాచారి ప్రసంగించారు సమావేశానికి శ్రీ బాల మల్లయ్య అధ్యక్షత వహించారు.

మహాసభ ముగింపు సందర్భంగా ప్రదర్శన, బహిరంగసభ జరిగాయి బహిరంగ సభకు మూడవ తరగతి ఉద్యోగుల నాయకుడు శ్రీ బాలమల్లయ్య అధ్యక్షత వహించారు

మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది అధ్యక్షుడిగా శ్రీ టి బాలకృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ ఆదినారాయణ, శ్రీ బి రాజరత్నం, శ్రీ మహమ్మద్ హుసేన్, సర్కిల్ కార్యదర్శిగా శ్రీ యం. నారాయణరెడ్డి, అర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ యం సుబ్బారావు కోశాధికారిగా శ్రీ సజ్జన్ సింగ్‌లు ఎన్నికయ్యారు

ఆకలిచావు

విజయనగరం తాలూకా "నీలావతి" గ్రామంలో యాచకవృత్తితో జీవిస్తున్న 90 సంవత్సరాల శ్రీమతి గొట్టిపల్లి యల్లమ్మ ఆకలిబాధతో మాతిలోపలి ఆత్మహత్య చేసుకున్నది

కోపరేటివ్ బ్యాంక్ సిబ్బంది వేతనాలపెంపు

విజయనగరం కోపరేటివ్ బ్యాంకు సిబ్బంది వేతనాలను రు. 10 నుండి రు 70 వరకు కొత్తగా ఎన్నికై అధికారంలోకి వచ్చిన పాలకవర్గం పెంచింది

పాలకవర్గ సమావేశానికి శ్రీ పి అప్పల స్వామి అధ్యక్షత వహించారు. ఈ సంవత్సరం ఆనవరి నుండి యీ పెంపుదల అమలులోకి వస్తుంది నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగినందున వేతనాలను పెంచాలని బ్యాంకు సిబ్బంది కోరినమీదట పెంచినట్లు డైరక్టర్ శ్రీ మొకర అప్పారావు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

తేలుకుట్టి యువతి మృతి

తేలుకుట్టిన కారణంగా 25 సంవత్సరాల శ్రీమతి యం. సత్యవతి మరణించారు తేలుకుట్టిన సమయంనుండి మరుసటిరోజు అదే సమయానికి మరణించింది.

అక్టోబర్ విప్లవ దినోత్సవాలు

విజయవాడ నవంబరు 17

గుంటూరుజిల్లా విసుకొండలో పట్టణ ఇన్కమ్-పన్ అధ్యక్షుడు పంచాయితీ ఉపాధ్యక్షులు శ్రీ వీరిపెట్టి కోటయ్య అధ్యక్షతన అక్టోబరు విప్లవ దినోత్సవం యీ నెల 8 న జరిగింది

ప్రజాశక్తి శాంతి సంఘ కార్యదర్శి శ్రీ పొన్నం వీరాంజనయ్య, గుంటూరు ఇన్కమ్ పన్ అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ ప్రజాశక్తి అభ్యుదయ రచయితల సంఘ అధ్యక్షులు శ్రీ గంగినేని, శ్రీ పులుపుల శివయ్య ప్రసంగించారు. శ్రీ రాధాకృష్ణ వందన సమర్పణ చేశారు.

క్రొల్లూరులో

తెనాలి తాలూకా కొల్లూరులో అక్టోబరు విప్లవ దినోత్సవ సందర్భంగా ఇన్కమ్‌పన్ జనరల్‌వాడి జరిగింది

జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ ప్రహిదాపావు హాజరయ్యారు నూతన అధ్యక్షులుగా శ్రీ ఉప్పల గోపాలరావు, కార్యదర్శిగా శ్రీ చెరుకూరి వెంకటేశ్వరరావులను, 5 గురు కార్యవర్గ సభ్యులను సమావేశం ఎన్నుకున్నది

సాయంత్రం శ్రీ మన్నే ఉమామహేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీ మన్నే సుబ్రహ్మణ్యయ్య శ్రీ వెనుకూరి వెంకటేశ్వరరావులు విప్లవ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు అనంతరం భాస్కర్ దళంచే బుర్రకథ చెప్పబడింది.

పిడుగురాళ్ళలో

పిడుగురాళ్ళ పట్టణ ఇన్కమ్-పన్, శాంతి సంఘం ఆధ్వర్యాన నవంబరు 7 న విప్లవ దినోత్సవం జరిగింది

డాక్టర్ రాజేంద్ర సమావేశానికి అధ్యక్షత వహించారు గుంటూరులో ఇన్కమ్-పన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. ఆనందరావు ప్రసంగించారు

మచిలీపట్నంలో

మచిలీపట్నంలో పట్టణ ఇన్కమ్-పన్ అధ్యర్యాన స్థానిక ఆయస్సు క్లబ్ గోలేన్ జూబిలీ హాలులో అక్టోబరు విప్లవ దినోత్సవం సందర్భంగా యీ నెల 7 వ సభ జరిగింది

జిల్లా ఇన్కమ్ అధ్యక్షులు డాక్టర్ యం పద్మనాభంగారు సభకు అధ్యక్షత వహించారు పట్టణ ఇన్కమ్-పన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మండేటి మోహనరావు కృష్ణాజిల్లా శాంతి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె శ్రీనివాసమూర్తి, జిల్లా ఉపాధ్యాయ నాయకులు శ్రీ వి ఏ వి.నాగేశ్వరరావు జిల్లా శాంతి సంఘ కార్యదర్శి శ్రీ యం కృష్ణారావు, పట్టణ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ జి బి వి. సుబ్బారావుగారు, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ యం శ్రీహరి, పట్టణ ఇన్కమ్-పన్ అధ్యక్షులు శ్రీ జంపా వెంకటరామశాస్త్రి ప్రసంగించారు

జగన్నాథపురం గ్రామంలో

పశ్చిమ గోదావరిజిల్లా కాడేపల్లిగూడెం తాలూకా జగన్నాథపురం గ్రామంలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన విప్లవదినోత్సవం జరిగింది

శ్రీ ఏ కృష్ణ సభకాన్ని ఆధ్యక్షరించారు జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి ధనుంజయ ప్రసంగించారు

పాలగూడెం గ్రామంలో

ఏలూరుతాలూకా పాలగూడెంగ్రామంలో అక్టోబరు విప్లవ దినోత్సవం జరపబడింది - సభకు శ్రీ పట్టాల రామదాస్ అధ్యక్షత వహించారు. తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు ప్రసంగించారు

శ్రీ గోరా 73 వ జయంతి

విజయవాడ, నవంబరు 17

శ్రీ గోరా 73 వ జయంతి సందర్భంగా యిక్కడ సభ జరిగింది ఆయన తమ జీవితానుభవాలను వివరించారు.

వ్యవసాయ కార్మిక సంఘ నిధి

కొల్లూరు, నవంబరు 17

కొల్లూరులో వ్యవసాయ కార్మికులు ఈనెల 8 వ తేదీన మూడు ఎకరాలలో కొత కోసి తమ వ్యవసాయ కార్మిక సంఘానికి నిధిని సమకూర్చుకున్నారు

కోర్టులలో ఎన్నికల కేసులు

న్యూఢిల్లీ, నవంబరు 18

దేశంలోని వివిధ కోర్టులలో ఈ నెల ఒకటవ తేదీనాటికి 180 ఎన్నికల కేసులు పెండింగులో వున్నాయని, ఇందులో 70 దరఖాస్తులు అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా వున్నవని న్యాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ పరోజివిమహిషి, శ్రీసేన్ గుప్తాకి తెలియజేశారు.

జనసంఘ్‌కు 23, డి. కె డి కి 11, పిండికేట్‌కి 9; సోషలిస్టు పార్టీకి 7, మార్క్సిస్టుపార్టీకి 5; కమ్యూనిస్టుపార్టీకి 3 స్వతంత్రపార్టీకి, ఇండిపెండెంట్లు మరియు యితరులకు వ్యతిరేకంగా 87 దరఖాస్తులు వున్నాయని ఆమె అన్నారు.

ఉచితం ! ఉచితం !! ఉచితం !!!

తెల్ల మచ్చలు

"గౌతంబుహి" ఆయుర్వేదిక్ మెడిసిన్ తెల్లమచ్చలనుపోగొట్టి శరీరాన్ని మామూలు రంగుకు తీసుకువస్తుంది. ఒకడోస్ మెడిసిన్ ఉచితం వెంటనే వ్రాయండి

Goutam Ayurved Bhawan
S D 3)
P O Katri sarai (Gaya)

విజయవాడ- శేష్‌మహల్ (ఎ.సి)

విశాఖపట్నం - గీత్ (ఎ.సి)

థియేటర్లలో 20-11-74 నుం అడ్వాన్సు బుకింగ్ ఇవ్వబడును

నవంబర్ 22 విడుదల

5 పాత్రలకి మనోజ్‌కుమార్!
* రచయిత మనోజ్‌కుమార్!
* దర్శకుడు మనోజ్‌కుమార్!
* నిర్మాత ... మనోజ్‌కుమార్!
* హీరో ... మనోజ్‌కుమార్!

రోటీ కపడా ఔర్ మకాన్

కలర్ ఈస్ట్‌మన్ కలర్

ఆంధ్రా - హైదరాబాద్ రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్ విజయవాడలో జరుగబోవు సందర్భంలో 21-11-74 రాత్రి రెండవ ఆట విజయవాడ శ్రీ వెంకటేశ్వర (ఎ సి.)లో "రోటీ కపడా ఔర్ మకాన్" ప్రత్యేక ప్రదర్శన మామూలు రేట్లకే ప్రదర్శింపబడుతుంది వివరాలు థియేటరువద్ద తెలుసుకొనండి.

Devi

నవంబర్ 23 విడుదల

* శ్రీ వేంకటేశ్వర కళ్యాణమునకు పూర్వగాథ * వకుళాదేవి పూర్వగాథ! (యశోద పూర్వగాథ)
* పద్మావతి జన్మ వృత్తాంతం! ..
* ఏడు కొండలు వెలసిన కథ!

ఇలా ఎన్నో చిత్రవిచిత్ర సన్నివేశాలతో నిండిన భక్తిముక్తి దాయకమైన పూర్ణ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం!

శ్రీ వేంకటేశ్వర కళ్యాణము

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాతలు: బిసూర్యనారాయణ, యన్.బి రెడ్డి, యు బి.నవరత్నాలు

విజయసారథి ఫిలింస్ రిలీజ్

ఆంధ్ర కృష్ణా గుంటూరు నెల్లూరు, ఎర్పేడు గోదావరి : ఎజయవారధి రిలీజ్ (విజయవాడ) : వైజాగ్, శ్రీకాకుళం : పద్మా పిక్చర్స్ (వైజాగ్) : మాధవ్ గోదావరి పాయరాం రిలీజ్ (రాజమండ్రిపురం) : నీలెవ్ : శ్రీ బాలాజీ ఫిలిమ్స్ (గుంతకల్లు)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ARS RTC

17-11-74 విశాలాంధ్ర 5 వ పేజీలో ప్రకటింపబడిన ప్రకటన స్కీము నెంబరు 207/74 అని ప్రకటింపబడినది దానిని 208/74 గా చదువుకొన గోర్తాము

జనరల్ మేనేజరు,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్.

"ఆ రోజున నిజం చెప్పక 'సత్యానికి సంకెళ్ళు' పడ్డాయి! ఇవాళ నిజం చెప్పినా సత్యానికి సంకెళ్ళు పడుతున్నాయి! ఏమిటిసార్ యిదీ....?"

3 వ వారం

లక్ష్మీ చిత్రవారి

సత్యానికి సంకెళ్లు

కథ-స్క్రీన్‌ప్లే దర్శకత్వం కె.యస్.ప్రకాశరావు

నిర్మాతలు మీరామకృష్ణారావు-ఆదినారాయణరావు

విజయ కంబైన్స్

Kalamandir VIJAYA

విశాలాంధ్ర పత్రికాసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: డి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: పి. జగన్నాథరావు. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 520004 R. No. 1138/57.